RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,
సంపుటి: 16 సంచిక : 61 శుక్రవారం 19. 6. 2026 ఎడిటర్: జేరిపోతుల సంపత్ వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

# భూకబ్జాలు పెడితే వీపులు సున్నం చేస్తం

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



- ఎల్బీనగర్‌లోని గుర్రంగూడలో ఎకో పార్క్ ప్రారంభం
- మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీ చేసినప్పుడు తనను ఓడించేందుకు కొందరు ప్రయత్నించారు
- రాష్ట్రంలో రూ.35.50 కోట్ల అభివృద్ధి పనులతో పాటు ఎకో పార్కు
- భూ కబ్జాల వల్ల ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రాను తీసుకొచ్చాం
- ప్రస్తుతం ఢిల్లీ నగరం కాలుష్యంతో అల్లాడుతోంది
- ఆ పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదనే ఉద్దేశంతోనే విస్తృతంగా మొక్కల పెంపకం

హైదరాబాద్ తెలంగాణ వాణి)
మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీ చేసినప్పుడు తనను ఓడించేందుకు కొందరు ప్రయత్నించారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వన మహోత్సవంలో భాగంగా ఇవాళ గుర్రంగూడలోని ఎకో పార్కులో ఆయన నాగలింగం మొక్కను నాటారు. రాష్ట్రంలో రూ.35.50 కోట్ల అభివృద్ధి పనులతో పాటు ఎకో పార్కులో రోబోటిక్ ఏనుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని అన్నారు.తంగా మొక్కల పెంపకం మల్కాజ్‌గిరి ఎంపీగా తాను పోటీ చేసినప్పుడు ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు తనకు 30 వేల ఓట్ల భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. పార్లమెంట్‌లో తాను చేసిన పోరాటాన్ని గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం పీసీసీ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిందని, ఆ తర్వాత తాను వెనక్కి తిరిగి చూసుకోలేదని అన్నారు.



# రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది

బీఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి

- 7600 మంది రైతులు మరణిస్తే రైతు బీమా ఇవ్వలేదు
- బోనస్ ఇస్తామంటున్న 7 రకాల వడ్ల వల్ల రైతులు ఎకరానికి 10 క్వింటాళ్లు నష్టపోతారు

రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. వివిధ కారణాలతో 7600 మంది రైతులు మరణిస్తే వాళ్లకు రావాల్సిన ఇన్స్యూరెన్స్ డబ్బులు ఇప్పటి వరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించకపోవడం వల్లనే రైతులకు బీమా డబ్బులు రాలేదని వార్తలు వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే ప్రజలు ఈ కాంగ్రెస్ నాయకులను కనుమరుగు చేస్తారని విమర్శించారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)



## జూన్ 23 నుంచి రాష్ట్రంలో వర్షాలు..

- విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఐఎంబీ అంచనా
- దీర్ఘకాలికంగా కొనసాగుతున్న వేడిమి నుంచి రిలీఫ్

పంట సాగుకోసం ఎదురుచూస్తున్న రైతులకు నైరుతి రుతుపవనాల రాకతో పెద్ద ఊరట

# ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

## భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

- వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కేబినెట్‌లో నిర్ణయం
- జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభ
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం

మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఆందోళన




వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు మంత్రి ఉత్తమ్. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

# రాయదుర్గంలో భూముల వేలంపై హైకోర్టు స్టే

- సర్వే నంబర్ 83/1లో ఇటీవల నిర్వహించిన భూముల వేలంపై 3 వారాలు స్టే
- ఎస్‌బీఐ, టీజీఐఐసీ, గౌర వెంచర్స్‌కు నోటీసులు జారీ
- వేలంలో అక్కడ ఎకరం రూ.237 కోట్లు
- రాయదుర్గంలో ఎస్‌బీహెచ్‌కు 2010లో ఐదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయింపు




## ఏపీ మాజీ మంత్రి కారుమూరి కుమారుడు సునీల్ అరెస్ట్

- ఏపీలో వైకాపా హయాంలో జరిగిన మద్యం రవాణా కుంభకోణం
- హైదరాబాద్‌లో ఆయన్ను అధికారులు అరెస్ట్ చేసి ఈడీ కార్యాలయానికి తరలింపు
- అనంతరం నాంపల్లిలోని కోర్టులో హాజరు

# పవన్‌కల్యాణ్‌పై కేసు ఎందుకు పెట్టలేదు?

ప్రాంతీయవాదాన్ని వేర్పాటువాదంతో పోల్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసు పెట్టలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్‌ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కేసు పెట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణలో ఉందని విమర్శించారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని ప్రాధాన్యత లేని అంశంగా భావిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పలువురు నేతలు తెలంగాణ భావజాలంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమానికి అండగా నిలిచిన కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ప్రజల త్యాగాలను అవమాన పరిచినట్లేనని కవిత అన్నారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

- తెలంగాణ రక్షణ సేన (టీఆర్‌ఎస్) అధ్యక్షురాలు కవిత
- కేసు పెట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణలో ఉంది
- కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం





## ఆర్టీసీ ఉద్యోగులకు 11 శాతం ఫిట్‌మెంట్?

- ఆర్టీసీ సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన
- ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల అధికారితో చర్చించి సంఘాల ఎన్నికలు
- 2023-26 మధ్యకాలంలో రూ.1,078 కోట్ల వ్యయంతో 2,815 నూతన బస్సులను కొనుగోలు

## కిషన్‌రెడ్డిపై సీఎం తప్పుడు ప్రచారం

- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు
- 'రెండున్నరేళ్ల పాలనలో రేవంత్‌రెడ్డి 71 సార్లు ఢిల్లీకి
- కనీసం 15 సార్లు కేంద్ర మంత్రులను కలిశారు.
- ఇప్పుడు అపాయింట్‌మెంట్ ఇప్పించడం లేదంటూ కిషన్‌రెడ్డిపై ఆరోపణలు



## ఈ నెల 30న రైతు భరోసా నిధులు విడుదల

- రైతు భరోసా నిధుల విడుదలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం
- ఈ నెల 30న ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించే భారీ బహిరంగ సభ
- రైతులు ఖరీఫ్ సాగు పనుల్లో నిమగ్నమయ్యారు.




## వందలాది డ్రోన్‌లతో విరుచుకుపడిన ఉక్రెయిన్

- మాస్కోలో నిలిచిన విమాన సర్వీసులు
- రాజధాని అంతటా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం
- దూసుకొచ్చిన 500కు పైగా డ్రోన్‌లు



## వం: ఇంధన ధరలు వెంటనే తగ్గించలేం: కేంద్రం

- అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినంత మాత్రాన.. ఆ పెంపును వెంటనే తగ్గించలేము
- పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్‌గోపీ






## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**మందమర్రి జూన్ 18 (తెలంగాణ వాణి విలేకరి)**

యోగా సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధి స్తుందని,అనేక రకాల రుగ్మతలను నివారిం చుకోవచ్చని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సోత్కు సుదర్శన్, డైరెక్టర్ పుస్కూరి నర్సింగరావు చైర్ పర్సన్ పోలు శ్రీనివాస్, అన్నారు. ఊరు మందమర్రిలోని రామా లయం సమీపంలో గురువారం ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతునరసింగరావు--ప్రణతి దంపతుల ఆధ్వర్యం లో, మీనాక్షి యోగా పిరమిడ్ ధ్యాన శిక్షణ కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. యోగా పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకుని దానిని నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని సూచిం చారు. యోగా తో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి వ్యాధులను కూడా నియంత్రించు కోవచ్చని అన్నారు.యోగా శిక్షణ కార్యక్రమం ముగి యనున్న నేపథ్యంలో, మందమర్రి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్లు కొంపెల్లి లలిత, మీనాక్షి, లైన్స్ క్లబ్ సెక్రటరీ జాకీర్ హుస్సేన్, తాడి కొండ లూథర్ భూపాల్, బింగి రాజన్న,ఆలయ పూజారి,తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీ లక్ష్మి భాయి వర్ధంతి వేడుకలు




**మందమర్రి జూన్ 18 (తెలంగాణ వాణి విలేకరి)**

స్వాతంత్ర్య సమరయో ధురాలు రాణి ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతిని పురస్కరించు కొని రిటైర్డ్ ఆర్మీ జవాన్ సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్ హల్, రాణి పివ్ హల్ దంపతుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక సింగరేణి పాఠశాల లో రాణి ఝాన్సీ లక్ష్మీ బాయి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు జె. పురుషోత్తం మాట్లాడు తూ. ఝాన్సీ లక్ష్మీబాయి భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన నాయకు రాలని, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన భారత తిరుగు బాటులో ఆమె కీలక పాత్ర పోషించారని అన్నారు. భారత దేశ చరిత్రలో ఒక వీరవనితగా స్వాతంత్ర్య సమరయోధురాలిగా గౌరవించబడిందని అన్నారు.ఆమె ధైర్యం సంకల్పం నేటికీ అనేక మందికి ప్రేరణ నిస్తా యని,విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించు కోవడంతో పాటు స్వాతం త్ర్య సమరయోధులను స్మరించుకోవలసిన అవసరం ఉందని అ న్నారు. అనంతరం రాజేష్ రాజేష్ ఫీహ్వాల్ మాట్లా డుతూ..విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొం దించే లక్ష్యంతో పాఠశాల లో స్వాతంత్ర్య సమర యోధులు, మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని అ న్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, మరియమ్మ,వాణి,దేవి జయశ్రీ,కల్పలత, రవీందర్,ప్రసాదరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు భూమిపూజ



**ఆదిలాబాద్, జూన్ : 18 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

అదిలాబాద్ పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ పలు అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. ఫిల్టర్ బెడ్ వద్ద రూ.10 లక్షల వ్యయంతో కాంపౌండ్ వాల్, వార్డ్ నెంబర్ 16 సుందరయ్య నగర్ రూ.50 లక్షల వ్యయంతో శానిటేషన్ వాహనాల కోసం ఆధునిక గ్యారేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ గ్యారేజ్‌లో వాటర్ సర్వీసింగ్, వెల్డింగ్, మరమ్మత్తులు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయబడనున్నాయి. దీంతో మున్సిపాలిటీ పరిధిలోని శానిటేషన్ వాహనాల మరమ్మత్తులు ఒకేచోట సమర్థవంతంగా నిర్వహించే అవకాశం కలుగుతుందని చైర్‌పర్సన్ తెలిపారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన ఫ్లడ్ నిధుల ద్వారా రూ.1.10 కోట్ల వ్యయంతో కల్వర్టులు, ప్యాచ్‌వర్క్‌లు మరియు ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని 10 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో కొనుగోలు చేసిన రోడ్డు క్రాసింగ్ సిమెంట్ పైపుల నిర్మాణాలు పట్టణంలో కొనసాగుతున్నాయని తెలుపడం జరిగింది. అదిలాబాద్ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, సర్వాంగ సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, టీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎనగంటి ప్రకాష్, వైస్ చైర్మన్ రోహిత్, స్వాతి మంగేష్ , సలీం మున్సిపల్ కౌన్సిలర్లు, జిశాన్ , అర్బాజ్ మున్సిపల్ ఏఈ కిరణ్ , నితిన్ , డిఈ సందీప్ , ఈఈ అరుణ్ కుమార్ అధికారులు,మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహాదేవ్ తండా దాహార్తికి చెక్

### కొత్త బోరు మంజూరు గ్రామస్తుల హర్షం

**నిర్మల్ - కుంటాల: జూన్ 18 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



నిర్మల్ జిల్లా కుంటాల మండలం మేధాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మహాదేవ్ తండాలో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. కొంతకాలంగా తండాలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొనడంతో గ్రామస్తులు ఇటీవల మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డిని కలిసి తమ సమస్యను వివరించి కొత్త బోరు మంజూరు చేయాలని కోరారు.దీనిపై స్పందించిన ముధోల్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి సమస్యను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి చొరవతో తండాకు కొత్త బోరు మంజూరు కావడంతో గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోరు మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,ముధోల్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మా రాజన్న,ఉపసర్పంచ్ కళ్యాణ్ రామారావు,మాజీ సర్పంచ్ మోర్ చంద్రకాంత్,కాంగ్రెస్ నాయకులు సిందే వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, జూన్ 18(తెలంగాణ వాణి ప్రతినిధి)**





బాసరలో జరగనున్న గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం బాసర పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే సంవత్సరంలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా పాత పుష్కర ఘాట్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, అవసరమైన చోట కొత్త ఘాట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్కర ఘాట్లను భక్తులకు కనువిందుగా ఉండేలా సుందరీకరించాలని, కళ్యాణ కట్ట, పిండ ప్రదాన వేదికలు, దుస్తులు మార్చుకునే గదులను తక్షణమే నిర్మించాలని సూచించారు. చేపట్టే ప్రతి నిర్మాణ పనిలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఘాట్ల సమీపంలో భక్తులకు తాగునీటి కొరత లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే, ఆయా శాఖల అధికారులు తమకు కేటాయించిన పనులకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ మాస్టర్ ప్లాన్‌పై కూడా చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, బాసర ఆలయ ఈవో అంజనా దేవి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## థాబాలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**ఆదిలాబాద్, జూన్ : 18 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**



జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారిపై మరియు అంతర్రాష్ట్ర రహదారిపై ఉన్న థాబాల నిర్వాహకులు మరియు ఓనర్లతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు స్థానిక జిల్లా కేంద్రంలోని డి.ఎస్.పి కార్యాలయంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గల దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించ కూడదని కఠినంగా తెలియజేశారు. అనగా ముఖ్యంగా థాబాలలో మద్యం సేవించడం, మద్యం అమ్మకం, గంజాయి, మాదకద్రవ్యాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దాబాలలో మద్యం సేవించడం వల్ల, జాతీయ రహదారులపై పార్కింగ్ చేయడం వల్ల వాహన ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం పెరుగుతుందని ప్రమాదాల నివారణకు ఇలాంటి చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ప్రమాదాలు జరిగిన ఎడల దాబా యజమానులు బాధ్యతను వహించాల్సి వస్తుందని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్క దాబాలను కూడిన మంచి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కెమెరాలలో థాబాలలో వస్తున్న వారు వెళ్తున్నవారు థాబా పరిసర ప్రాంతాలు హైవే లాంటి ప్రదేశాలు పూర్తిగా నిక్షిప్తమయ్యే విధంగా చూసుకోవాలన్నారు. థాబాకు వచ్చే ప్రతి వాహనం దాబా యొక్క పార్కింగ్ స్థలాలలో మాత్రమే నిలిపి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై దాబాలకు వచ్చే వాహనాలు పార్కింగ్ చేయరాదని తెలియజేశారు. థాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు నేరస్తులు పాల్పడే విషయాలను మాట్లాడిన, ఆయుధాలు కనిపించిన, గంజాయి మాదకద్రవ్యాలు వంటి వాటి సమాచారం ఉన్న పోలీసు లకు సమాచారం అందించాలని వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. అనుమానస్పద వ్యక్తులకు ఎలాంటి ఆశ్రయం కల్పించవద్దని, అలాంటి వ్యక్తుల సమాచారం వెంటనే పోలీస్ యంత్రాంగానికి తెలియజేయాలని తెలిపారు. పదేపదే నిబంధనలు ఉల్లంఘించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తూ బైండవర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు బి సునీల్ కుమార్, బి డి ప్రేమ్ కుమార్, రహీం పాషా, కె నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విట్టోలిలో అభివృద్ధి సందడి

- **నూతన గ్రామ పంచాయతీ భవనం, ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

**ముధోల్: జూన్ 18 (తెలంగాణ వాణి)**





నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామంలో నూతన oగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, ఇందిరమ్మ ఇళ్లను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని అన్నారు.ప్రజలకు పరిపాలనా సేవలు మరింత వేగంగా,సమర్థవంతంగా అందించడంలో నూతన పంచాయతీ భవనం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారుల గృహాలను సందర్శించారు.సొంత ఇంటి కల సాకారం కావడం ప్రతి కుటుంబానికి ఆనందదాయకమైన సందర్భమని పేర్కొంటూ,పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు ఎంతో ఉపయోగ కరంగా ఉన్నాయని తెలిపారు.గ్రామాభివృద్ధి,మౌలిక సదుపాయాల విస్తరణ,సంక్షేమ పథకాల అమలు ద్వారా గ్రామాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, మండల నాయకులు,గ్రామ పెద్దలు,లబ్ధిదారులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్

**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూలై 18(తెలంగాణవాణి విలేకరి)**



కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీ,సీ.బ్లాక్ మెయిన్ రోడ్డులో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ల మరమ్మత్తు పనులను కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ షేక్ హమీద్ పటేల్ ప్రత్యక్షంగా సందర్శించి పర్యవేక్షించారు. గత కొంతకాలంగా డ్రైనేజీ లైన్లలో ఏర్పడిన సాంకేతిక సమస్యల కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించిన హమీద్ పటేల్ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, కొండాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేస్తానని తెలిపారు.మౌలిక వసతుల మెరుగుదలకోసం అవసరమైన ప్రతి అంశంపై నిరంతరం అధికారులతో సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై స్పందిస్తూ.పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తున్న హమీద్ పటేల్ నిస్థానిక కాలనీవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అరుణ్, సిబ్బందిస్థా కాలనీవాసులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్ష మద్దతు తెలిపిన చైర్మన్...

**జమ్మికుంట, జూన్ 18, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**



తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ ఒ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు ) ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ కొలుగురి తిరుపతి, శ్రీనివాస్, రాసపల్లి సంజీవ్, మరేపల్లి ప్రశాంత్ తదితరులు చేస్తున్నటువంటి రిలే దీక్షలకు మద్దతు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చేస్తున్నవి న్యాయమైన న్యాయమైన డిమాండ్ల గా తెలుపుతూ వారు కోరినట్లుగా మున్సిపాలిటిలో పని చేసే ఔటోసోర్సింగ్ ఎన్ఎమ్ ఆర్ పిక్స్ పే కార్మికులను పర్మినెంట్ చేయాలి 2వ పిఆర్సి ప్రకటించి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి కేటగిరి వేతనాలు అమలు చేయాలి మున్సిపాల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా డబుల్ బెడ్రూమ్స్, ఇందిరమ్మ ఇల్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి మున్సిపాల్ కార్మికులకు మరణిస్తే దహనం ఖర్చులకు 30 వేల రూపాయలు ఇవ్వాలి మున్సిపాల్ కార్మికులకు ఒక్కపూట 8 గంటల పని విధానం అమలు చేయాలి.ప్రతి సంవత్సరం మున్సిపాల్లో పనిచేసే శానిటేషన్, వాటర్ వర్క్స్ హరితహారం, ఎలక్ట్రిషన్, డ్రైవర్లకు రక్షణ పరికరాలు అందజేయాలి.మున్సిపాల్ పరిధిలో పనిచేసే డ్రైవర్లకు,జవాన్లకు మిగతా వారి వలె డ్రైవర్స్ కేటగిరి వేతనం ఇవ్వాలి అని తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొలుగురి సురేష్,ఫిరోజ్, మంద రాజేష్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు..

## వొడితల ప్రణవ్ పరామర్శ

**వీణవంక, జూన్ 18, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**



హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు, అలాగే వీణవంక గ్రామ శాఖ అధ్యక్షుడి కుటుంబాలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పి ఓదార్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ కుటుం బాలకు అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలు సుకున్న వొడితల ప్రణవ్, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పారదర్శకంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

**చిగురుమామిడి జూన్ 18 ( తెలంగాణ వాణి విలేఖరి )**

చిగురుమామిడి మండలంలో మలి దశ తెలంగాణ ఉద్యమకారులను పారదర్శకంగా గుర్తించడం జరుగుతుందని ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఉద్యమం చేసిన వారిని గుర్తించడం జరుగుతుందని జేఏసీ చైర్మన్ సింగిరెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో జేఏసీ చైర్మన్ స్వగృహంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు అనే అంశంపై ఉద్యమ కారుల సమక్షంలో చర్చలు జరిపి అసలైన ఉద్యమకారులను గుర్తించే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన పన్యాల భూపతిరెడ్డి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కష్టనష్టాలకు వొర్చి తెలంగాణ ఉద్యమంలో పాల్గొ న్న ఉద్యమకారులను సరైన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు మండలంలో తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా పాల్గొన్న నాయకులకు సరైన గుర్తింపును ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు చీకోటి రమణయ్య , కానుగంటి భూమ్ రెడ్డి ,రామోజీ కృష్ణమాచారి, రాజేశ్వర్ రెడ్డి ,సర్వర్ పాష, పత్తెం రమేష్, మామిడి అంజయ్య, గూడెం లక్ష్మి,, పన్యాల భూపతిరెడ్డి, పన్యాల నాగిరెడ్డి, మాధవరెడ్డి,హనుమాండ్ల సత్యనారాయణ, కనుకయ్య, తాళ్లపల్లి సంపత్, నీలికొండ దశరథం, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా భూ క్రయ విక్రయాలకు బ్రేక్

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు భూ క్రయ విక్రయాలకు బ్రేక్ పడనున్నది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన వెబ్‌సైట్, అనుబంధ ఆన్‌లైన్ సేవలు షెడ్యూల్ చేసిన సర్వర్ నిర్వహణ పనుల కారణంగా తాత్కాలికంగా అందుబాటులో ఉండవని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.

# ఖరీఫ్ సాగు చేసే రైతులకు యూరియా ఆన్ లైన్ బుకింగ్ కష్టాలు.

- ప్రభుత్వం అన్ లైన్ విధానం తక్షణమే తోలగించాలి.
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ విజ్ఞప్తి.



**హుస్నాబాద్ జోన్ 18 (తెలంగాణ వాణి ఆర్ సి)**
ఖరీఫ్ సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వ ఆన్ లైన్ విధానం ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడం 48 గంటల లోపే యూరియా బస్తాలు తీసుకోవాలని తెలియక పోవడం వల్ల యూరియా బస్తాల కొసం రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం మీద ఆధారపడిన రైతులకు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం అన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకునే విధానం తేలియక పోవడం తో యూరియా బస్తాలు బుకింగ్ సరిగ్గా అవ్వక పోగా పైగా రైతులకు ఎకరాకు 2 బస్తాల యూరియా ఇవ్వడం వల్ల రైతులు అష్ట కష్టాలు పడుతున్నాందున ఎకరాకు 3 బస్తాల యూరియా ఇచ్చి అన్ లైన్ విధానం రద్దు చేసేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే రైతులకు గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డిని గడిపె మల్లేశ్ విజ్ఞప్తి చేశారు.

# విజయవంతంగా ముగిసిన జెయస్ఆర్ చలివేంద్రాలు.

**వంద రోజుల పాటు కష్టపడి పనిచేసిన టీం జే ఎస్ ఆర్ సభ్యులకు ఘన సన్మానం.**




**హుస్నాబాద్ జూన్ 18 (తెలంగాణ వాణి ఆర్ సి)**
వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రతి మండల కేంద్రం, ప్రధాన గ్రామాల్లో కూల్ మినరల్ వాటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదే స్పూర్తితో ఈ ఏడాది వేసవి కాలంలో కూడా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి హుస్నాబాద్ నియోజక వర్గంలో 20 చలివేంద్రాలను ఏర్పాటు చేసి 25లక్షల లీటర్ల కూల్ వాటర్ ని ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేశారు. జె ఎస్ ఆర్ స్వంత ఖర్చులతో యాభై లక్షలు ఖర్చు చేశారు. ఎండాకాలంలో వాహనదారులు, బాటసారులు, ప్రజలు ఎండ వేడిమి తట్టుకోలేక, వాటర్ బాటిల్ రూ. 20 కోనుగోలు చేసి, దాహార్తిని తీర్చుకుంటారు. ప్రజల దాహార్తిని తీర్చడం కోసం జేఎస్ఆర్ గారు స్వంత ఖర్చులతో నీళ్లు దానం చేయడం గొప్ప విషయమని వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ జె ఎస్ ఆర్ జీవిత కాలం సుఖ సంతోషాల తో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 100 రోజులు పాటు నిత్యం చలివేంద్రాల వద్ద ట్యాంక్ నిండా నీళ్ళు పోసి కూలింగ్ అయ్యేంత వరకు చలావేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రధాన పాత్ర పోషించి, పని చేసిన టీం జే ఎస్ ఆర్ సభ్యులు రాహుల్, అఖిల్ ను జే ఎస్ ఆర్ శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, సీనియర్ నాయకులు కాయిత అరుణ్ రెడ్డి, టౌన్ కార్యదర్శి బుర్ర రాజు, టీం జే ఎస్ ఆర్ సభ్యులు పాకల రాజిరెడ్డి, కనకం వెంకట్, రజినీ కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

**కలెక్టర్ సత్యప్రసాద్**




మల్లాపూర్:జూన్18 మండల కేంద్రంలోని కెఎంఆర్ ఫంక్షన్ హాలులో బిఎల్ఓలకు గురువారం ఎస్ఐ ఆర్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ నిర్వహించడంలో పూర్తి బాధ్యత బిఎల్వోలదేనని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ముఖ్యపాత్ర బిఎల్వోలదేనని ఆచితూచి వ్యవహరిస్తూ ఖ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఓటర్ల నుండి వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలోపన పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి,మల్లాపూర్ తహసిల్దార్,ఎంపీడీవో, బూతు లెవల్ అధికారులతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సూపర్వైజర్లకు బిఎల్ఓ లకు శిక్షణ



**రాజాపేట జూన్: 18(తెలంగాణ వాణి విలేకరి)**
జూన్ 25వ తేదీ నుండి స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రారంభం కాబోతున్నందున జ డ్పీహెచ్ఎస్ రాజాపేట లో సూపర్వైజర్లకు బి ఎల్ ఓ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకా రెడ్డి తహసీల్దార్ వి. ప్రదీప్ కార్యక్రమంలో పాల్గొని బి ఎల్ ఓ లకు కిట్లు పంపిణీ చేశారు. స్పెషల్ సమ్మరీ సీజన్ పై శిక్షణ ఇవ్వడానికి ఏ ఎల్ ఎం టి లు దినేష్ కుమార్ ఉదయ్ కుమార్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ లతో పాటు సూపర్వైజర్లు ఆర్ ఐ నర్సింహులు, ఏ ఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రహ్మత్, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ లతో పాటు జి పి ఓ లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలన కలెక్టర్ ప్రతిమా సింగ్

- మెదక్ జిల్లాలో యూరియా కొరత లేదు -జిల్లా కలెక్టర్
- ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్ మరియు మార్క్ ఫెడ్ లో 6,300 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టార్ట్ కలదు

**మెదక్ జిల్లా జూన్ 18 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నామన్న కలెక్టర్ ప్రతిమ సింగ్. రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులకు నాణ్యమైన సేవలంది ంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు . నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. పారదర్శక సేవలతో రైతుల విశ్వాసం పొందాలి. రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని, జిల్లాలో యూరియా కొరత లేదని, ప్రస్తుతం 6300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో కలదని రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో యూరియా సరఫరా విషయంపై కలెక్టర్ మాట్లాడుతూ యూరియా కోసం యాప్ రూపొందించడం జరిగిందని రైతులు ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకుని సమయానికి అనుగుణంగా డీలర్స్ దగ్గరకు వెళ్లి అవసరానికి అనుగుణంగా యూరియా తీసుకువచ్చున్నారు. యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదని ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్, మార్క్ ఫెడ్ లో 6,300 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టార్ట్ కలదనీ ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం అని వివరించారు. రైతులు సమన్వయం పాటిస్తూ సహకరించాలని తెలిపారు . రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా రైతు సేవ



కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఐకేపీ రైతు సేవా కేంద్రంలో విక్రయించే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు సంబంధించిన లైసెన్సులను దుకాణంలో స్పష్టంగా కనిపించే విధంగా భద్రంగా ప్రదర్శించాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు చేసే వ్యవసాయ ఇన్పుట్లపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి నష్టాలు కలగకుండా నాణ్యమైన విత్తనాలు, ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు, పురుగుమం దులను మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నకిలీ (లేదా) నాసిరకం ఉత్పత్తులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధిలో రైతు సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెంపునకు తోడ్పడాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.

# క్యాన్సర్ వ్యాధిపై తీసుకోవలసిన జాగ్రత్తలు క్యాన్సర్ పై అవగాహన

**క్యాన్సర్ నిపుణులు డాక్టర్ టీ. స్రవంతి**
**భువనగిరి జూన్: 18(తెలంగాణ వాణి విలేఖరి)**
దేశంలోనే వైద్య సేవల్లో సరికొత్త రికార్డులను సృష్టిస్తున్న సికింద్రాబాద్ లోని ప్రముఖ యశోద ఆసుపత్రి క్యాన్సర్ రోగుల పాలిట వరంగా మారింది. ప్రపంచ స్థాయి నాణ్యమైన చికిత్సను సామాన్యులకు సైతం అందుబాటులోకి తెస్తూ, క్యాన్సర్ వైద్యంలో సరికొత్త విప్లవానికి తెరలేపింది. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా అత్యంత అధునాతనమైన "హైపర్ సైట్" రేడియేషన్ టెక్నాలజీని యశోద ఆసుపత్రి ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సంకల్ప హోటల్ లో గురువారం క్యాన్సర్ నిపుణులు యశోద ఆసుపత్రి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ ప్రపంచస్థాయిలో క్యాన్సర్ పై వస్తున్న మార్పులు చికిత్స అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ దేశంలోనే క్యాన్సర్ వ్యాధిపై నివారణకు "హైపర్ సైట్" సాంకేతికతో యశోద ఆసుపత్రిలో అందుబాటులోకి రావడం ఒక విప్లవం అన్నారు. ఈ నూతన సాంకేతికత ద్వారా వివిధ రకాల క్యాన్సర్లకు అత్యంత ఖచ్చితత్వంతో కూడిన చికిత్స అందించడం సాధ్యమవుతుందని




ప్రముఖ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ స్రవంతి తెలిపారు. సాధారణంగా క్యాన్సర్ అనగానే ప్రజల్లో తీవ్రమైన భయాందోళనలు నెలకొంటాయని, అయితే సరైన సమయంలో వ్యాధిని గుర్తిస్తే సంపూర్ణంగా నయం చేయవచ్చని డాక్టర్ స్రవంతి పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన "హైపర్ సైట్" టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ కణితుల (టూమర్స్) పరిమాణాన్ని, అవి ఉన్న స్థానాన్ని సెకన్ల వ్యవధిలో, అత్యంత స్పష్టమైన ఇమేజింగ్ ద్వారా స్క్రీన్‌పై చూడవచ్చని వివరించారు. దీనివల్ల కణితి చుట్టూ ఉండే ఆరోగ్యకరమైన అవయవాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, కేవలం క్యాన్సర్ కణాలపై మాత్రమే రేడియేషన్ ప్రభావం పడేలా ఖచ్చితమైన చికిత్స అందించవచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్, లంగ్ క్యాన్సర్, ప్రోస్టేట్, గ్యాస్ట్రోఇంటెస్టినల్ మరియు తల-మెడ భాగాలలో వచ్చే వివిధ రకాల క్యాన్సర్లకు ఈ విధానం అద్భుతంగా పనిచేస్తుందని ఆమె అన్నారు. ఈ సరికొత్త చికిత్సా విధానం వల్ల రోగులు ఆసుపత్రిలో గడపాల్సిన సమయం చాలా వరకు తగ్గుతుందని, రేడియేషన్ దుష్ప్రభావాలు సైడ్ ఎఫెక్ట్స్ కూడా తక్కువగా ఉంటాయని డాక్టర్ స్రవంతి స్పష్టం చేశారు. క్యాన్సర్ పట్ల సమాజంలో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక మౌలిక వసతులు కలిగిన యశోద ఆసుపత్రిలో ఈ "హైపర్ సైట్" టెక్నాలజీ అందుబాటులోకి రావడం దేశీయ వైద్య రంగంలో ఒక మైలురాయిగా నిలిచిందని తెలిపారు. ఎలాంటి సంక్లిష్టమైన క్యాన్సర్ రకాలకైనా ఇక్కడ అంతర్జాతీయ స్థాయి చికిత్స లభిస్తుందని, రోగులు ధైర్యంగా ఉండి వ్యాధిపై పోరాడి క్యాన్సర్ పై విజయం సాధించాలని డాక్టర్ స్రవంతి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ యం. వెంకట్ , జనరల్ మేనేజర్ కే.సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ జూన్ 20 నుంచి ప్రారంభం

- జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు.
- రైతులు ముందస్తు కొనుగోళ్లకు వెళ్లవద్దని సూచన
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జూన్-18(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
వానాకాలం-2026 సీజన్‌కు సంబంధించి రైతులకు యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా, సులభతరంగా అందించేం దుకు జూన్ 20వ తేదీ నుంచి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్‌ను అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఇవి సుమారు 4 లక్షల 40 వేల బస్తాలకు సమానమని ఆయన పేర్కొన్నారు. రైతులు యూరియా కొరతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులు ఒకేసారి ముందస్తుగా యూరియా కొనుగోలు చేయకుండా, అవసరమైన సమయంలో మాత్రమే యాప్ ద్వారా బుక్ చేసుకొని తమకు నచ్చిన ఎరువుల దుకాణంలో యూరియా పొందవచ్చని తెలిపారు. ఒకసారి యూరియా పొందిన రైతు తిరిగి అవసరమైతే 15 రోజుల అనంతరం మాత్రమే పొందగలడని పేర్కొన్నారు. యాప్ ద్వారా బుక్ చేసిన యూరియా బస్తాలను సంబంధిత రైతు మాత్రమే పొందగలడని, తద్వారా జిల్లాలోని ప్రతి రైతుకు సమానంగా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కావున రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ముందస్తు కొనుగోళ్లకు వెళ్లకుండా అవసరమైన సమయంలో మాత్రమే యూరియాను బుక్ చేసుకొని ప్రశాంతంగా పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

# ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు హెచ్చరిక

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.**
**మండల విద్యా అధికారి జింక మల్లేష్**

**పెద్దపల్లి, జూన్ 18 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపెల్లి జిల్లా మండలంలోనిరామగుండం మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మండల విద్యా అధికారి (ఎంఈఓ) జింక మల్లేష్ హెచ్చరించారు. మండల కేంద్రంలో నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యాబోధన ప్రభుత్వ మార్గ దర్శకాల అమలే ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, మరుగుదొడ్లు, భద్రతా ప్రమాణాలు, పరిశుభ్రమైన వాతావరణం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల విషయంలో పారదర్శకత పాటించాలని, తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం



మోపే విధంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు. విద్యార్థుల నుండి అనవసర రుసుములు వసూలు చేయడం, బలవంతంగా పుస్తకాలు, యూనిఫారాలు కొనుగోలు చేయించాలని ఒత్తిడి చేయడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించడం, వారి వివరాలను విద్యాశాఖకు అందించడం, విద్యార్థుల హాజరు నమోదు, అకాడమిక్ రికార్డుల నిర్వహణ వంటి అంశాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే విద్యార్థుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాల బస్సులు రవాణా సదుపాయాలు నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించిన పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి పాఠశాల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ విద్యా విధానాలు, నూతన మార్గదర్శకాలు, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం యాజమాన్యాల సందేహాలను మండల విద్యా అధికారి నివృత్తి చేశారు.

## రవియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ లెవెల్ మీటింగ్‌లో పాల్గొన్న నాయకులు



**హైదరాబాద్ /శేరిలింగంపల్లి జూన్ 18(తెలంగాణవాణి విలేకరి)**
శేరిలింగంపల్లి నియోజకవర్గ మియాపూర్ డివిజన్ నరేన్ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ ఆధ్వర్యంలో జరగనున్న ఎస్ఐఆర్ సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులతో విస్తృత స్థాయిలో చర్చలు కొనసాగు తున్నాయి. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వ ర్యంలో శ్రీరామ్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు విజయ్ రెడ్డితోఉమ్మడి శేరిలింగంపల్లి డివిజన్ బూత్ కమిటీ సమావేశం వేశంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం. బూత్ స్థాయి కమిటీల బలోపేతం. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అలాగే 23వ తేదీన జరగనున్న సమా వేశానికి భారీ ఎత్తున కార్యకర్తలను సమీకరించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్ర మంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలుపార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ బీఆర్ఎస్ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు తెలియజేశారు.



## కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం

**పటాన్ చెరు , జూన్ 18, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
పటాన్ చెరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన గడప ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పృథ్వీరాజ్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు రామ్మోహన్, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో సుప్రియకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, జూన్ 18, (తెలంగాణ వాణి రిపోర్టర్);**



హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని జి. సుప్రియ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'పర్యావరణ, జీవసంబంధ అనువర్తనాల కోసం హైబ్రిడ్ లోహ నానోకాంపోజిట్ల జీవసంశ్లేషణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ కె. ఫణి రాజా, సహ-పర్యవేక్షకుడు డాక్టర్ పి.వి.నాగేంద్ర కుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ కుమారి చేసిన డాక్టరల్ పరిశోధన, ముఖ్యమైన పర్యావరణ, బయోమెడికల్ అనువర్తనాలు కలిగిన అధునాతన మెటల్ నానోకాంపొజిట్ల గ్రీన్ సింథసిస్ పై దృష్టి సారించినట్టు వారు వివరించారు. ఈ అధ్యయనం మెరుగైన ఫోటోకాటలిక్, యాంటీ బాక్టీరియల్, ఎలక్ట్రోకెమికల్, సెన్సింగ్ లక్షణాలను ప్రదర్శించినట్టు తెలిపారు. సుస్థిర సాంకేతిక పరిష్కారాల కోసం పర్యావరణ అనుకూల నానో పదార్థాల సామర్థ్యాన్ని ఇది నొక్కి చెబుతోందన్నారు. డాక్టర్ సుప్రియ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎరువుల ధరలు తగ్గించాలి

**చౌటుప్పల్ జూన్ 18,(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



భారీగా పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చే సబ్సిడీలకు కోతవిదించి ఎరువుల ధరలను విపరీతంగా పెంచారని విమర్శించారు. రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్న కేంద్ర పాలకులకు వ్యతిరేకంగా రైతులు సమీకృతులై ఎరువుల ధరలు తగ్గించే వరకు పోరాడాలని పశ్యపద్మ పిలుపునిచ్చారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడంతో రైతులు కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు లేక నాటిన పత్తి విత్తనం మొలకెత్తుతదా లేదా అని రైతులు దిగులు పడుతున్నారని తెలిపారు. వ్యవసాయ అధికారులు ఎక్కడికక్కడ గ్రామ స్థాయిలో ఎల్ నినో ప్రమాదాన్ని రైతులకు విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా చైతన్యవంతం చేయాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఎంఈఓ కార్యాలయంలో ఆర్టిఐ దరఖాస్తు అందజేత




**చౌటుప్పల్, జూన్ 18 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గుర్తింపు, భద్రతా ప్రమాణాలు మరియు అవసరమైన అనుమతులతో నడుస్తున్నాయా లేదా అనే అంశాలపై పూర్తి సమాచారం వెల్లడించాలని కోరుతూ బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం--2005 (ఆర్ టి ఐ యాక్ట్) క్రింద దరఖాస్తు సమర్పించడం జరిగింది. ఈ దరఖాస్తులో గుర్తింపు లేని , గడువు ముగిసిన గుర్తింపుతో కొనసాగుతున్న పాఠశాలల వివరాలు, తనిఖీ నివేదికలు, అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రాలు, భవన భద్రతా ప్రమాణాలు, శాఖ జారీ చేసిన నోటీసులు, తీసుకున్న చర్యలు, పెండింగ్ వ్యవహారాలు మరియు సంబంధిత అధికారిక రికార్డులను అందించాలని కోరారు. విద్యార్థుల ప్రాణ భద్రత, విద్యా ప్రమాణాల పరిరక్షణ మరియు ప్రభుత్వ శాఖలలో పారదర్శకత పెంపొందించడమే ఈ దరఖాస్తు ముఖ్య ఉద్దేశమని బిఆర్ఎస్వి నాయకులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుస్తున్న విద్యాసంస్థలపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా ప్రయోజన అంశాలలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బిఆర్ఎస్వి నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముట్టుకులోజు రాఘవ, కోశాధికారి మొహమ్మద్ ఫరాన్, నాయకులు గంగాదేవి శివ, ఉదారి రాకేష్, అత్తు, జున్ను పాల్గొన్నారు.

## బాలానగర్ మండల్ లో ని గురుకుల స్వచ్ఛ పాఠశాల--స్వచ్ఛ భారత్



**బాలానగర్ జూన్ 18(తెలంగాణ వాణి ప్రతినిది )**

బాలానగర్ మండల్లో పీఎంశ్రీ బాలికల జనరల్ గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం "స్వచ్ఛ పాఠశాల--స్వచ్ఛ భారత్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్, వంగూరి యాదయ్య, శ్రీనివాస్ నాయక్, మల్లేష్, సామ్యా నాయక్, భరత్, సందీప్ కుమార్, నాగేష్, సురేష్ నాయక్, కుమార్ నాయక్ ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్.. యువకుడి మృతి

రాజేంద్రనగర్ : రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కుకట్ పల్లిలో నివాసం ఉండే కార్తీక్ (24) ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి శంషాబాద్‌లో తన స్నేహితుడిని కలిసి తిరిగి కూకట్‌పల్లి వైపు వెళ్తున్న సమయంలో ఏజీ కాలేజ్ మెయిన్ గేట్ సమీపంలోని బ్రిడ్జిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కార్తీక్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. యువకుడు అతివేగంగా బైకును డ్రైవ్ చేయడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో తేలింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజల్లో భక్తి భావం పెంపొందిస్తున్న ఎమ్మెల్యే

**గూడెం మహిపాల్ రెడ్డి సొంత నిధులతో దేవాలయాలు**

**పటాన్ చెరు, జూన్ 18, (తెలంగాణ వాణి రిపోర్టర్) :**

పటాన్ చెరు నియోజకవర్గంలో ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందిస్తున్నారు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక విలువల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆలయాల నిర్మాణం, పునర్నిర్మాణ కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తున్నారు. తాజాగా జేపీ కాలనీ డివిజన్ పరిధి లోని సింఫనీ కాలనీలో గురువారం ఉదయం శివాలయం, రామాలయం, అమ్మవారి దేవాలయాల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం బండల మల్లన్న దేవాలయం ఆవరణలో చౌడమ్మ దేవాలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, నూతన





దేవాలయాలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు సొంత నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలలో ఆధ్యాత్మిక భావం పెంపొందించడంలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గం వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తూ పరమత సహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, చంద్రశేఖర్, మల్లేష్ యాదవ్, సుధాకర్, విజయ్, వెంకటేష్, ధనరాజ్ గౌడ్, రాజు, నాగమల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు పూర్వపు యధాస్థితి ఉండేలా నిర్మాణం చేపట్టాలి

**-ఆర్డీవోకు వినతిపత్రం అందజేత**

**చౌటుప్పల్, జూన్ 18 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ కేంద్రం నుండి వలిగొండ రోడ్డులోని సర్వే నెంబర్ 174, 175 మరియు 176 లో ప్రవహిస్తున్న మొండికుంట కాలువ ఆక్రమణ గురించి గురువారం చౌటుప్పల్ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆక్రమణ జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించడం జరిగింది. అనంతరం ఈ అక్రమణ గురించి ఆర్డిఓ కి వినతి పత్రం అందజేశారు. గత 2020 సంవత్సరంలో మొండికుంట కాలువ స్థలం ఆక్రమణ గురించి అప్పటి కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి మరియు కలెక్టర్ కు విన్నపించగా వారు 35 మీటర్ ల పొడవుతో కల్వర్టు నిర్మాణం మరియు 100 ఫీట్ల వెడల్పు తో మొండికుంట కాలువ నిర్మాణం జరుగుతుంది అని చెప్పి మొండికుంట కాలువ స్థలం ను ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం జరిగింది. కానీ అదే చోట ఇప్పుడు మళ్లీ కనీసం 20 మీటర్ ల పొడవు కూడా లేకుండా కల్వర్టు ను పునర్నిర్మాణం చేయడం జరుగుతుంది. చౌటుప్పల్ పట్టణ 80%





కు పైగా మురుగునీరు మరియు వర్షపు నీరు ఈ మొండికుంట కాలువ గుండా ప్రవహిస్తుంది కనుక భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 200 మీటర్ల పొడవుతో కల్వర్టు పూర్వపు యధాస్థితి ఉండేలా నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగింది. అలాగే 174, 175 , 176 సర్వే నెంబర్ల భూమిలో పరిమితి ని మించి జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ లను రద్దు చేసి అక్కడ జరిగిన అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని అలాగే సర్వే నిర్వహించి సరిహద్దుల ను గుర్తించాలని ఆ జోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్,పెద్దకొండూరు మాజీ సర్పంచ్ కాయితీ రమేష్ గౌడ్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు వంగాల రామాకాంత్ గౌడ్, వరగంటి భాను, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి దిండు భాస్కర్ గౌడ్,బీజేవైఎం మండల అధ్యక్షులు పబ్బు వంశీ, మండల బీజేపీ ప్రధానకార్యదర్శి పబ్బతి శేఖర్, బాతరాజు ప్రవీణ్, పర్నె శ్రీనివాస్ రెడ్డి, కుంభ బాబు, బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేలాది మందికి వెలుగు పంచుతున్న భూక్య జంపన్న

- **29వ ఉచితంగా మెగా కంటి వైద్య శిబిరం విజయవంతం.**
- **ప్రజా సేవే లక్ష్యం**

**ములుగు,జూన్18(తెలంగాణ వాణి)**

:ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తన కార్యాలయంలో నిర్వహించిన 29వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. జిల్లాలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య నిపుణుల బృందం బాధితులకు పరీక్షలు నిర్వహించి,కంటి ఆపరేషన్ అవసరమైన వారికి తదుపరి చికిత్సలు,ఉచిత కంటి ఆపరేషన్ల చేయించడానికి హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులు పంపించడం జరిగింది . గత రెండున్నర సంవత్సరాలుగా ములుగు జిల్లాలోని ప్రతి మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు,నిరుపేదలకు భూక్య జంపన్న ఆధ్వర్యంలో



ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడంతో పాటు వైద్య ఖర్చుల భారం తగ్గించే విధంగా సహకారం అందిస్తూ ఆయన ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు రాజకీయాలు ప్రజాసేవకు వేదిక కావాలని చెప్పే నాయకులు చాలామంది ఉన్నప్పటికీ ఆ మాటలను చేతల్లో చూపిస్తున్న నాయకుల్లో భూక్య జంపన్న ఒకరని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. .ఈ సందర్భంగా ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు బుక్య జంపన్న మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి వైద్య శిబిరాలు నిర్వహించడం ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించలేని విద్యార్థులకు సాయం చేయడం, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు అండగా నిలవడం వంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని అన్నారు.గతంలో అమలైన "కంటికి వెలుగు" పథకం స్ఫూర్తితో ప్రస్తుతం స్వంత నిధులతోనే ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు వెలుగు పంచుతున్నారని పలువురు ప్రశంసించారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువవుతూ, నిజమైన ప్రజా నాయకుడిగా భూక్య జంపన్న గుర్తింపు పొందుతున్నారని శిబిరానికి హాజరైన వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న ప్రజలు భూక్య జంపన్నకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.

# దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్ ఘనంగా జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూన్ 18(తెలంగాణ వాణి)**

కుత్బుల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్‌కుమార్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు,డీసీసీ ఉపాధ్యక్షులు బియ్యని శివ కుమార్, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, అవిజే జేమ్స్ సిద్దనోల సంజీవరెడ్డి,లక్ష్మా రెడ్డి, రషీద్, మైసిగారి శ్రీనివాస్, ఆలేటి శ్రీనివాస్,సంతోష్ ముదిరాజ్ , లాయక్, అజయ్, ప్రవీణ్ ముదిరాజ్ రంగన్న, మధు సూదన్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.



# ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణకు సన్నద్ధం కావాలి

- **ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏల పాత్ర కీలకం**
- **శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు,జూన్18(తెలంగాణ వాణి):**

ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని, ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో బూత్ లెవల్ ఆఫీసర్లు, బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర కీలకంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు గురువారం ఎస్.ఐ.ఆర్ నిర్వహణ, బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏల శిక్షణ తరగతుల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైనదని, ప్రతి ఓటరుకు సరైన నమోదు, మార్పులు, సవరణలు ఖచ్చితంగా జరిగేలా అధికారులు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా, డూప్లికేట్ నమోదులను గుర్తించి, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించేలా బి.ఎల్.ఓలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీ శుక్రవారం



ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాల వారికి ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల వారికి పి.ఎస్.ఆర్ గార్డెన్, గోవిందరావుపేటలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 20వ తేదీ శనివారం ఏటూరునాగారం, కన్నాయి గూడెం, మంగపేట మండలాల వారికి ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో, 22వ తేదీ సోమవారం కొత్తగూడ, గంగారం మండలాల వారికి కొత్తగూడ రైతు వేదికలో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు ఈ శిక్షణలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, పేరు, చిరునామా మార్పులు, డూప్లికేట్ నమోదుల గుర్తింపు, అభ్యంతరాల పరిశీలన, ఎన్నికల నిబంధనలు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు.మండలాల పరిధిలోని బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఏలకు ముందస్తు సమాచారం అందించి, శిక్షణ తరగతులను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ములుగు నియోజకవర్గ పరిధిలోని 303 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ప్రతి కేంద్రానికి బి.ఎల్.ఓలు, సంబంధిత సూపర్వైజర్ల పేర్లు, సంప్రదింపు వివరాలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం, ఈ.ఆర్.ఓ కార్యాలయ నోటీస్ బోర్డుల ద్వారా, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

ప్రతి పోలింగ్ స్టేషన్ వారీగా పోలింగ్ స్టేషన్ నంబర్, పేరు, సంబంధిత బి.ఎల్.ఓ పేరు, మొబైల్ నంబర్, బి.ఎల్.ఓ సూపర్వైజర్ పేరు, మొబైల్ నంబర్ వివరాలను ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచాలన్నారు.ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలకు అవసరమైన సేవలు, మార్గదర్శకత్వం అందించడంలో బి.ఎల్.ఓలు కీలకంగా వ్యవహరించాలని, పారదర్శకత, ఖచ్చితత్వం, ప్రజల భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# సూరారం చౌరస్తాలో ఉన్న రోడ్డు పనులను త్వరగా పరిష్కరించండి

రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్... జూన్ 18..( తెలంగాణ వాణి**

) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం చౌరస్తాలో గత మూడు నెలల నుండి పైప్ లైన్ పనులను నిర్వహిస్తున్నారు ,అబాలానగర్ టు నరసాపూర్ రోడ్డులో 3నెల నుంచి పని నత్త నడకన నడుస్తుంది. ఈ విషయంపై జోనల్ కమిషనర్, ట్రాఫిక్ ఏసిపి, పోలీసు ఉన్నతాధికారులు,పరిశీలించి రోడ్డు పనులు త్వరగా జరగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చిన్నంగా తయారయిందని. సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలకు, కళాశాలలు. స్కూలుకు వెళ్లేదారిలో చాలా ఇబ్బంది జరుగుతుంది ఆయన ఆరోపించారు గత ఏడాది కూడా రోడ్డు అటు పక్కల ఇదేవిధంగా, వరద కాలువ నిర్మాణంతో ప్రజలు, వాహనదారులు,చాలా ఇబ్బంది పడ్డారు నిరంతరం ట్రాఫిక్ పోలీసులు ఒక మంది పని చేసిన ఆ సమస్య పరిష్కారం కావడం లేదు ఈ ట్రాఫిక్ పోలీసులకు తలనొప్పిగా భారంగా మారింది. ఈ యొక్క కాంట్రాక్టర్ డ్రైనేజ్ పైప్ లైన్ త్వరగా పూర్తి చేయాలని ఉద్యోగాలకు కాలేజీలకు వెళ్లే వారికి ఐదు నిమిషాల సమయం 30 నిమిషాలవుతుంది,సమయం వృధా కాకుండా చూడాలని, ప్రభుత్వ ఉన్నతాధికారులు కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, పని త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ములుగు జిల్లా కలెక్టర్ పేరుతో ఫేక్ వాట్సాప్ సందేశాలు

- అధికారులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు,జూన్18(తెలంగాణ వాణి):**

ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పేరుతో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు వాట్సాప్ ద్వారా ఫేక్ మెసేజ్‌లు పంపుతూ అధికారులను సంప్రదించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఇటువంటి నకిలీ సందేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లా కలెక్టర్ అధికారిక సమాచార వ్యవహారాలు కేవలం అధికారిక మార్గాల ద్వారానే జరుగుతాయని స్పష్టం చేశారు.తెలియని నంబర్ల నుంచి జిల్లా కలెక్టర్ పేరు,ఫోటో, ఇతర వివరాలు ఉపయోగించి వచ్చే సందేశాలను నమ్మకుండా వెంటనే తమ దృష్టికి,స్థానిక పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండి, సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# అర్వపల్లి ఎస్సై ఈటా సైదులు సస్పెండ్

**సూర్యాపేట జిల్లా జూన్ 18 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో )**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం, నాగారం సర్కిల్ పరిధిలోని అర్వపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఈటా సైదులను బుధవారం జిల్లా ఎస్పీ కె నరసింహ సస్పెండ్ చేశారు.విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడమే కాకుండా, ఒక కీలక ఫోక్సో కేసు వ్యవహారంలో అనుచిత ప్రమేయం ఉన్నట్లు వచ్చిన ఆరోపణలను సీరియస్‌గా పరిగణించిన ఉన్నతాధికారులు ఈ చర్య తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.పలు కేసుల్లో ఆధారాలను తారుమారు చేసి అవినీతి, అక్రమాలను పాల్పడ్డట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనల పై ఉన్నతాధికారులు ప్రాథమిక స్థాయిలో విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. విచారణలో బయటపడిన అంశాల ఆధారంగా తక్షణ చర్యగా సస్పెన్షన్ విధించినట్లు సమాచారం. ఈ పరిణామం పోలీస్ విభాగంలో చర్చనీయాంశంగా మారింది.అయితే, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. విచారణ అనంతరం మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.

# నీట్--2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

-పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్, రామగుండం పోలీస్ కమిషనర్



**మంచిర్యాల, జూన్ 18 (తెలంగాణ వాణి):**

నీట్--2026 పునః పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డిసిపి. భాస్కర్, మంచిర్యాల ఏసిపి. ప్రకాష్‌లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీక్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నెల 21న పరీక్షను తిరిగి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,204 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానుండగా, పరీక్షల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల--జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్ష నిర్వహణలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు, ప్రశ్నాపత్రాల భద్రత, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ ధృవీకరణ, తనిఖీ వంటి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పరీక్ష కేంద్రాల వద్ద పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, ప్రథమ చికిత్స కిట్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ఏర్పాట్లపై సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, డిజిటల్ పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.పరీక్షలను సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# జీపీ కార్మికులకు జీవో 6 ప్రకారం వేతనాలు పెంచండి

**జీపీ వర్కర్స్ యూనియన్ ఎంపీడీవోకు వినతి**

**జూలూరుపాడు: జూన్ 18 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**



రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాల జీవో 6 ప్రకారము 14 నుంచి 18 వేల వేతనాలను గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాలని ,లేదా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీ యు సి ఐ) అను బంధ , గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు ఈరోజు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని,మండల పరిషత్ కార్యాలయం లో యంపిడిఓ తాళ్లూరి రవి ,వెంగన్నపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ రామారావు ,కార్యదర్శి ల కార్యాలయంలో వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గోపాల రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 73 షెడ్యూల్ జీవోలను రద్దు చేస్తూ, మూడు జోన్లుగా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్త వేతనాలను పెంపుదల ప్రకటించారని,ఈ వేతనాల పెంపుదల జీవో 6ను విడుదల చేస్తూ గెజిట్ ముద్రించారని, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తెస్తున్న వేలాదిమంది గ్రామపంచాయతీ వర్కర్లను కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వర్కర్లుగా గుర్తించి, పెంచిన జీతాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు .అతి తక్కువ వేతనాలతో కడు దుర్భరమైన జీవితాలు గడుపుతూ కష్ట పడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు కొత్త జీవోలు అమలు కాకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారని గోపాలరావు ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలో సుమారు 60000 మంది కార్మికులు పనిచేస్తున్నారని వారందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన వేతనాలను అందజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి తక్కువ వేతనం పొందుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు కొత్తగా పెంచిన జీతాలు వర్తింపజేయాలని గోపాలరావు డిమాండ్ చేశారు.అనేక సంవత్సరాల నుండి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా ఇన్సూరెన్స్ లేకుండా అభద్రత భావంతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్ అమలు చేయాలని, కార్మికులకు నేడు నెలకు 9500 రూపాయలు మాత్రమే జీతాలు లభిస్తున్నాయని, కార్మికులు కట్టాల్సిన ప్రావిడెంట్ ఫండ్ వాటాను కూడా ప్రభుత్వమే భరించాలని అన్నారు.అలాగే కార్మికులకు,ప్రకటించినట్లుగా ప్రతి నెల ఒకటవ తేదీ నాడు గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు ఇవ్వాలని ,పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి,పని భారం తగ్గించి, మల్టీపర్పస్ వర్కర్లను అండగా రాష్ట్ర ప్రభుత్వం మే నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు భూక్యా నాగు , కార్యదర్శి ధనుమంతరావు , ఉపాధ్యక్షుడు నరేష్, సహాయ కార్యదర్శి శిరంశెట్టి వినోద్, మరియు కార్మికులు గౌష్ భాష, వంశి నవీన్,గురవమ్మ, శివ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ రద్దు చేయాలి -- అన్నదాతను కాపాడాలి: మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**ఎల్లారెడ్డి, జూన్ 19 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

యూరియా కొనుగోలుకు అమలు చేస్తున్న యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డిలో నిర్వహించిన రైతు ధర్నాలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాప్ కారణంగా స్మార్ట్‌ఫోన్లు లేని, నిరక్షరాస్యులైన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్, సర్వర్ సమస్యల వల్ల రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని పేర్కొన్నారు. యాప్ సమస్యల కారణంగా సకాలంలో యూరియా అందక పంట దిగుబడులు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా ఆధార్ కార్డు లేదా పట్టాదారు పాస్‌పుస్తకం ఆధారంగా యూరియా పంపిణీ చేయాలని, రెండు రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని కేంద్రాల్లో సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను ఏకం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# భాజపా నాయకుణ్ణి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సురేందర్

**ఎల్లారెడ్డి జూన్ 18 తెలంగాణ వాణి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండలం మీసాన్ పల్లి గ్రామానికి చెందిన భాజపా నాయకుడు ఎస్ ఎన్ రెడ్డి గారి మాతృమూర్తి ఇటీవల మరణించడంతో మాజీ ఎమ్మెల్యే సురేందర్ వారి ఇంటికి వెళ్లి మృతురాలు చిత్రపటానికి నివాళ్ల అర్పించారు గురువారం నాడు మాజీ ఎమ్మెల్యే సురేందర్ వారి ఇంటికి వెళ్లి భాజపా నాయకుడు ఎస్ ఎన్ రెడ్డి ను పరామర్శించి ఆయనకు మనో ధైర్యాన్ని కల్పించారు వీరితో పాటు ఎల్లారెడ్డి బారాసా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి ఎల్లారెడ్డి సొసైటి అధ్యక్షుడు ఎగుల నర్సింలు నాగిరెడ్డి పెట్ మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి మాజీ మున్సిపల్ సభ్యులు రాము అరవింద్ గౌడ్ తోపాటు తదితరులు ఉన్నారు

# రామగుండం నియోజకవర్గంలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై విస్తృత శిక్షణ



**పెద్దపల్లి , జూన్ 18(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**

ఎన్నికల నమోదు అధికారి అసిస్టెంట్ కలెక్టర్ (లోకల్ బాడీస్) జె . అరుణ శ్రీ, ఆధ్వర్యంలో పీటీఎస్‌లోని కాకతీయ కళ్యాణ మండపంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని అసిస్టెంట్ ఎన్నికల నమోదు అధికారులు బూత్ లెవల్ ఆఫీసర్లు బి ఎల్ ఓ లు సూపర్వైజర్లు, అలాగే వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.జూన్ 25 నుండి ప్రారంభం కానున్న ప్రత్యేక సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ -) ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధి విధానాలు, ఎన్నికల నిబంధనలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల మార్పులు, చిరునామా మార్పులు, మరణించిన లేదా వలస వెళ్లిన ఓటర్ల వివరాల తొలగింపు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జె . అరుణ శ్రీ, మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని పేర్కొంటూ, ప్రతి బి ఎల్ ఓ తన పరిధిలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం తహసీల్దార్ ప్రసాద్ , రామగుండం తహసీల్దార్ రవీందర్ రావు పాల్గొని ఎస్ ఐ ఆర్ కార్యక్రమం విజయవంతానికి అవసరమైన సూచనలు అందించారు. మాస్టర్ ట్రైనర్, నాయబ్ తహసీల్దార్ అనీల్ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ అందించారు.ఈ సమావేశానికి రాజకీయ పార్టీల ప్రతినిధులుగా బి ఆర్ ఎస్ పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే చందర్ , కాంగ్రెస్ బొంతల రాజేష్ , ఆసిఫ్ పాషా , బీఎస్పీ పార్టీ తరఫున జనగామ లింగయ్య , సిపిఐ పార్టీ తరఫున జి. గోవర్ధన్ హాజరై పలు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎన్నికల సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించబడిందని అధికారులు తెలిపారు. జూన్ 25 నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్



**సైదాపూర్:జూన్ 18 (తెలంగాణ వాణి)**

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాయి కల్ గ్రామంలో గల అటవీ భూమిలో మొక్కలు నాటడం జరిగింది.అడవి ఆవశ్యకత మొక్కలు నాటడం ప్రత్యేకత వాటి సంరక్షణ తదితర అంశాలపై అటవీశాఖ ఉన్నతాధికారులు పలు సూచనలు సలహాలు ఇవ్వ డం జరిగింది రాయికల్ అటవీ భూభాగంలో రాయికల్ జల పాతము అభివృద్ధి చేయడం కు కావలసిన ప్రణాళికలు ఉన్నత అధికారులకు పంప డం జరిగిందని తెలియజేయ డం జరిగింది ఈ కార్యక్రమం లో రాయికల్ గ్రామ సర్పంచ్ చాడ అఖిలా ప్రకాశ్ రెడ్డి, అటవీశాఖ ఉన్నతాధికారి లతా,ఎఫ్ ఆర్ ఓ అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ బీట్ ఆఫీసర్ నగేష్ రాయికల్ మాజీ ఉపసర్పంచ్ వేము నూరు రమేష్,యాదవ సంఘం అధ్యక్షులు అప్పని అశోక్,రాముడి రణధీర్ రెడ్డి గూడ రాజిరెడ్డి తదితరులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

# ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా యువజన కార్యదర్శిగా గండమల్ల వీరాంజనేయులు

**యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న నూతన కార్యదర్శి**

**హుజూర్ నగర్ జూన్ 18 తెలంగాణ వాణి**



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ కు చెందిన గండమల్ల వీరాంజనేయులు ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా యువ జన విభాగం కార్యదర్శిగా నియమితులయ్యారు. ఎస్సీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు తీగల అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గండమల్ల వీరాంజనేయులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, ఉపాధి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా పనిచేస్తానని తెలిపారు. యువతకు అండగా నిలుస్తూ సంఘం లక్ష్యాల సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# బీసీ విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ రెన్యువల్ చేసుకోండి

**నిర్మల్, జూన్ 18(తెలంగాణ వాణి ప్రతినిధి)**



బీసీ విద్యార్థులు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల రెన్యువల్ చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల రెన్యువల్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. అర్హులైన విద్యార్థులు ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు విద్యాసంస్థల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం త్వరలోనే అందించనుందని అన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, ఆ దరఖాస్తు పత్రాల జిరాక్స్ కాపీలను సంక్షేమ శాఖ కార్యాలయంలో తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ కోసం అభ్యర్థులు బీసీ కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, నివాస ధ్రువీకరణ పత్రం, ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన బ్యాంక్ ఖాతా వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ వివరాలన్నింటినీ ఆన్ లైన్లో ఖచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ ఉపకార వేతనాలకు సంబంధించిన ఇతర పూర్తి వివరాల కోసం నేరుగా శాఖ కార్యాలయాన్ని సందర్శించవచ్చున్నారు. మరింత సమాచారం కొరకు, సందేహాల నివృత్తి కొరకు 9849290043 నంబరును సంప్రదించవచ్చునని తెలిపారు.

# భూమి ఆక్రమణపై ఎమ్మార్వోకు ఫిర్యాదు

**ఆక్రమణ తొలగించాలని కాలనీవాసుల డిమాండ్**



**మందమర్రి,జూన్ 18 (తెలంగాణ వాణి):**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీ, డోర్లాబంగ్లా 4వ వార్డు కాలనీవాసులు ప్రభుత్వ భూమి ఆక్రమణ అంశంపై ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. కాలనీవాసుల కథనం ప్రకారం, కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం ఉన్న ప్రభుత్వ స్థలాన్ని స్థానికంగా నివాసం ఉంటున్న కొందరు వ్యక్తులు ఆక్రమించి తమ ఆధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే దారిని మూసివేస్తూ గేటు నిర్మించడం, రహదారి మధ్యలో షెడ్డు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు.ఈ విషయంపై ప్రశ్నించిన స్థానికులను దుర్భాషలాడటంతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నారని కాలనీవాసులు ఆరోపించారు. కాలనీలో గత 35 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వ భూమిపై జరిగినట్లు ఆరోపిస్తున్న ఆక్రమణలను పరిశీలించి, సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మార్వోను కోరారు. ఈ ఫిర్యాదులో కాలనీవాసులు గొర్రె రామచందర్, తిరుపతి వెంకటేశ్వర్లు, సంపత్ బచ్చలి, సురేందర్, ఆనందం, కనుకం లక్ష్మి, కుదిరిపాక రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నియమితులైన స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను కలిసిన సర్పంచ్ కోర్సా రమేష్

**జూలూరుపాడు: జూన్ 18 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**



జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో నిన్న నూతనంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన జినత్ కుమార్‌ను అనంతరం గ్రామ సర్పంచ్ కోర్స రమేష్ మర్యాదపూర్వకంగా కలిశి,శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, పోలీసు శాఖతో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ కోర్స రమేష్ పేర్కొన్నారు. అనంతరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ జినత్ కుమార్ కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటి అరుణ్ కుమార్,శ్యాంసుందర్ , ఉసికల వెంకటేశ్వర్లు ముక్తి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 21 ఆదివాసీ సభ విజయవంతం చేయండి



**చర్ల, జూన్ 18 (తెలంగాణ వాణి)**
చర్ల మండలంలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ, చట్టాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఆదివాసీ యువ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సుడిగాలి పర్యటనలో ఆదివాసీ యువ నాయకుడు పూనెం వరప్రసాద్ మాట్లాడుతూ, జూన్ 21న నిర్వహించనున్న ఆదివాసీ హక్కులు--చట్టాల అవగాహన సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి గూడెం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు. చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల హక్కులను సమర్థవంతంగా కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఉద్యమకారుడు తయారవ్వాలని, యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు.
అదే సమయంలో ఆదివాసీ మహిళలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్న ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని వరప్రసాద్ పేర్కొన్నారు. ఆదివాసుల రక్షణ కోసం అనేక చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం వాటిని సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమవుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్. కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవి, కలివేరు సర్పంచ్ తెల్లం లక్షణ్, భోదనెల్లి సర్పంచ్ సింగయ్య, కుర్నాపల్లి సర్పంచ్ శ్యామల, పేదిపల్లి సర్పంచ్ కణితి రామకృష్ణతో పాటు శ్యామల, తరుణ్, పూనెం రవికిరణ్, ఇర్ప అరుణ్, ఇర్ప సాయి, కోరం వేణు, తాటి శ్రీను, మడప అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ



**లక్ష్మీదేవిపల్లి జూన్ 18 ( తెలంగాణ వాణి)**
కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ గురువారం బాధ్యతలు స్వీకరించింది. చైర్మన్‌గా బానోత్ లాల్‌సింగ్, వైస్ చైర్మన్‌గా భూక్య జనార్ధన్, డైరెక్టర్లుగా అజ్మీరా అమ్రు, జోగ రామయ్య, మాళోత్ అశోక్ బాబు, బానోత్ రవి, తేజావత్ శివ, ఊకే నాగేశ్వరరావు, తేజావత్ రవికుమార్, వాడె లక్ష్మి, ఇస్లావత్ హరిలాల్, సపావట్ రవి, కంభంపాటి రమేష్, సత్యనారాయణలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం చైర్మన్‌తోపాటు పలువురు డైరెక్టర్లు లక్ష్మీదేవిపల్లి మండలంలోని కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డులో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు వారికి అభినందనలు తెలిపారు.

## ఓటర్ల ప్రక్షాళన వేళ మైనారిటీలు జాగ్రత్తగా ఉండాలి..

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక ప్రక్షాళన వేళ మైనారిటీలు, అర్హులైన ఓటర్లు జాగ్రత్తగా ఉండాలని మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో బీహార్, బెంగాల్‌లలో మైనారిటీ ఓట్లు గల్లంతయ్యాయని అన్నారు. ఇక్కడ అలాంటిది జరగకుండా చూస్తున్నామన్నాని చెప్పారు. సీఎం నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉంటే ఈనెల 25 నుండి రాష్ట్రంలో సర్ ప్రక్రియ జరగనుంది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 25న ప్రక్రియ ప్రారంభించి అక్టోబర్ 1 నాటికి తుది ఓటర్ల జాబితా ముగుస్తుంది. ఇందులో భాగంగా ఈనెల 24 నుండి జూలై 25 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి కనీసం మూడు సార్లు స్వయంగా వచ్చి ఓటర్ వివరాల ఫారాలను పంపిణీ చేస్తారు. వాటి ద్వారా పూర్తి వివరాలను సేకరిస్తారు. ఆన్ లైన్ ద్వారా కూడా వోటర్స్ వెబ్ సైట్ లో ఈ ఫారాన్ని సమర్పించవచ్చు.

## అన్ని ఆసుపత్రులకూ ప్రామాణిక ఎక్విప్మెంట్ జాబితా.. మంత్రి ఆదేశాలు

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలను మెరుగుపరచడం, మందుల కొనుగోలులో అవినీతికి తావులేకుండా పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాలభివృద్ధి సంస్థ (టీజీఎంఎస్ఐడీసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ (సీఎంఎస్) పనితీరుపై ఆయన బుధవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా, జిల్లా ఆసుపత్రుల వరకు అన్ని స్థాయిల వైద్యశాలల్లో చికిత్సలు, వసతుల పరంగా ఏకరూపత ఉండేలా ఒక నిర్దిష్టమైన ప్రామాణిక ఎక్విప్మెంట్ జాబితాను తయారు చేసి నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మందుల సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు క్యూర్ పరిధిలో ప్రస్తుతం ఉన్న రెండు సీఎంఎస్ కేంద్రాలకు అదనంగా మరో 4 కొత్త సీఎంఎస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అలాగే, సీఎంఎస్ ల నిర్వహణ కోసం 15 శాశ్వత భవనాల నిర్మాణానికి తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టీజీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.
సంస్థ ద్వారా కొనుగోలు చేస్తున్న మందులు, సర్జికల్స్, రీజెంట్స్, ఎక్విప్మెంట్ల టెండర్లలో పారదర్శకతను మరింత పెంచేందుకు ప్రస్తుతం ఉన్న 2 కమిటీలకు అదనంగా మరో 3 కమిటీలను కొత్తగా ఏర్పాటు చేసి, మొత్తం 5 కమిటీలను నియమించాలని మంత్రి ఆదేశించారు. లీకేజీలు, అవకతవకలకు తావులేకుండా ఉండేందుకు సంస్థలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారులను తక్షణమే బదిలీ చేయాలని సంస్థ ఎండీ గౌరవ్ ఉప్పల్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో పాటు, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) ఆస్పత్రులలో టీజీఎంఎస్ఐడీసీ ద్వారా కొనుగోలు చేస్తున్న మందులు, ఎక్విప్మెంట్స్, సివిల్ వర్క్స్ లను రెగ్యులర్ గా పర్యవేక్షించడానికి తక్షణమే 'నోడల్ ఆఫీసర్స్'ను నియమించాలని, టెండర్ల ప్రక్రియను నెలవారీగా విధిగా సమీక్షించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. హిమోఫిలియా బాధితులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. హిమోఫిలియా బాధితులకు నెలవారీగా అవసరమైన మందులను ఉచితంగా అందించాలని, ఈ ఔషధాలను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల (జీజీహెచ్) ద్వారా బాధితులకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. హిమోఫిలియా రోగులకు ఉపయోగించే అత్యంత కీలకమైన ఎమిసిజుమాబ్ మందులు ప్రస్తుతం ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ హాస్పిటల్స్ లో అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించగా, సంస్థ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 30లోగా కేవైసీ, బయోమెట్రిక్ చేసుకోవాలి

### పూర్తి చేయకుంటే గ్యాస్ సబ్సిడీ కట్!

### గ్యాస్ వినియోగదారులకు కేంద్రం మెలిక



**న్యూఢిల్లీ, జూన్ 18** వంటగ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉజ్వల పథకం లబ్దిదారులతో పాటు సబ్సిడీ పొందుతున్న సాధారణ గ్యాస్ వినియోగదారులు కూడా జూన్ 30 లోగా తమ బయోమెట్రిక్ పక్రియను కచ్చితంగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ గడువులోగా బయోమెట్రిక్ పూర్తి చేయని వారి ఖాతాల్లో సబ్సిడీ జమ కాకుండా నిలిపివేయనున్నారు. ఏడాదిగా ఈ-కేవైసీ పక్రియ కొనసాగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడంతో ఈ నెల 30లోపు పూర్తి చేయాలని కేంద్రం నిర్దేశించింది. ఒకవేళ జూన్ 30 గడువు దాటిన తర్వాత బయోమెట్రిక్ పూర్తి చేసుకుంటే.. ఆ తేదీ తర్వాత తీసుకునే సిలిండర్లకు మాత్రమే సబ్సిడీ లభిస్తుంది. గడువు ముగిసిన రోజు నుంచి బయోమెట్రిక్ పూర్తయ్యే మధ్య కాలంలో తీసుకునే సిలిండర్లపై సబ్సిడీని పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందని కేంద్రం తన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మే 18న జారీ చేసిన ప్రకటన ప్రకారం.. బయోమెట్రిక్ పక్రియ పూర్తి కాలేదనే నెపంతో వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ల సరఫరాను మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ నిలిపివేయకూడదు. అయితే, క్షేత్రస్థాయిలో అందుతున్న సమాచారం ప్రకారం.. బయోమెట్రిక్ పూర్తి చేయని వారికి సిలిండర్ల డెలివరీని ఆలస్యం చేయాలని లేదా నిలిపివేయాలని ఆయిల్ కంపెనీల నుంచి గ్యాస్ డీలర్లకు అనధికారిక ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడంతో, ఇటీవల జూన్ 7న సిలిండర్ ధరను రూ. 29 మేర పెంచారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సబ్సిడీ లేని గృహోపయోగ గ్యాస్ సిలిండర్ ధర రూ.994 పలుకుతోంది. కేంద్రం ఉజ్వల పథకం కింద ప్రతి సిలిండర్‌పై రూ.300 సబ్సిడీ ఇస్తుండగా, మిగిలిన అర్హులైన సాధారణ వినియోగదారుల బ్యాంక్ ఖాతాల్లో స్వల్ప మొత్తంలో సబ్సిడీ జమ అవుతోంది. మరోవైపు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. రాష్ట్రంలో సుమారు 1.26 లక్షలకు పైగా క్రియాశీలక గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఇండియన్ ఆయిల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కంపెనీలు బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోని వారి వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా పంచుకోనున్నాయి. గ్యాస్ కనెక్షన్ తీసుకున్నప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కసారి కూడా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయని వారు వెంటనే తమ పరిధిలోని గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి ఈ పక్రియను పూర్తి చేసుకోవాలి. జూన్ 30 లోగా ఈ పని పూర్తి చేసుకుంటేనే ఎలాంటి అంతరాయం లేకుండా సబ్సిడీ డబ్బులు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయి. గ్యాస్ కనెక్షన్లను ఆధార్‌తో అనుసంధానం చేయడంతో పాటు ముఖ గుర్తింపు, వేలిముద్రలు లేదా ఐరిస్ వంటి మూడు విధానాలతో ఎల్‌పీజీ వినియోగదారుల ఈ-కేవైసీని పూర్తి చేయనున్నారు. ఈ పక్రియ కోసం వినియోగదారులే నేరుగా ఆయిల్ కంపెనీల మొబైల్ యాప్ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవచ్చు. గ్యాస్ ఏజెన్సీల డీలర్ల వద్ద ఈ-కేవైసీ పూర్తి చేసేందుకు కూడా అవకాశం కల్పించారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీలు గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలోనే ఈ పక్రియను పూర్తి చేస్తున్నాయి.

# అమెరికా అధ్యక్ష భవనంపై భారీ ఉగ్రదాడికి కుట్ర

- ముందే పసిగట్టి అడ్డుకున్న ఇంటిలిజెన్స్

**వాషింగ్టన్, జూన్ 18** అమెరికా అధ్యక్ష భవనంపై భారీ ఉగ్రదాడి చేసేందుకు పన్నిన కుట్రను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ భగ్నం చేసింది. డొనాల్డ్ ట్రంప్ 80వ పుట్టిన రోజు సందర్భంగా వైట్‌హౌస్‌లో నిర్వహించిన యూఎఫ్‌సీ ఈవెంట్‌ను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, స్నైపర్లతో దాడి చేయాలని కొందరు వ్యక్తులు పన్నిన కుట్రను అధికారులు ముందుగానే గుర్తించి అడ్డుకున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎఫ్‌బీఐ వెల్లడించింది. నిందితులు ఐదుగురిలో ఒకరైన 19 ఏళ్ల ట్రైసెన్ ప్రాపర్ తల్లి ఇచ్చిన సమాచారంతోనే ఎఫ్‌బీఐ ఈ కుట్రను భగ్నం చేసింది. గూఢచర్యం, భారీగా ఆయుధాలు కొనుగోలు చేయడం, హిట్ అండ్ రన్ మిషన్ల గురించి కొందరితో అతడు మాట్లాడుతుండడాన్ని ఆమె గమనించి అనుమానించింది. వెంటనే ఆమె స్థానిక పోలీసులకు సమాచారం అందించింది. దీంతో ఎఫ్‌బీఐ అప్రమత్తమై నిందితులను అదుపులోకి తీసుకుంది. ఎఫ్‌బీఐ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. నిందితులు పేలుడు పదార్థాలు అమర్చిన డ్రోన్లతో వైట్‌హౌస్ సమీపంలోని భవనాలపై దాడి చేసి, ప్రజల్లో భయాందోళనలు సృష్టించాలనుకున్నారు. అనంతరం బయటకు పరుగులు తీసే ప్రజలపై స్నైపర్లతో కాల్పులు జరపాలనుకున్నారు. కొందరు నిందితులు ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ యాప్‌ల ద్వారా ప్రణాళికలు రూపొందించినట్లు దర్యాప్తులో తేలింది. ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాశ్ పటేల్ దీనిని ఒక పెద్ద ఉగ్రదాడి కుట్రగా అభివర్ణించారు. సరైన సమయంలో చర్యలు తీసుకోకపోయి ఉంటే భారీ ప్రాణనష్టం సంభవించేదని పేర్కొన్నారు. ఈ బృందంలోని వ్యక్తులకు ఒకరితో ఒకరికి సంబంధం లేదని ఎఫ్‌బీఐ అధికారులు తెలిపారు. వీరంతా ప్రభుత్వ వ్యతిరేకులని, లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు సంబంధించిన ÷ళ్లపై ట్రంప్ యంత్రాంగం తీరుతో నిరాశ చెందిన వారని, యూదు వ్యతిరేకులని పేర్కొన్నారు. ప్రస్తుతం అరెస్టు చేసిన వారిపై అధికారులు పలు కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.






# సైబర్ నేరస్థులు 'పరాన్నజీవులు'..

### సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూన్ 18** సైబర్ నేరస్థులు అమాయక ప్రజలను మోసంచేసి కోట్లాది రూపాయలు కాజేసే పరాన్నజీవులని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఓ సైబర్ ఫ్రాడ్ కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించి, సదరు పిటీషన్‌ను తిరస్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది న్యాయస్థానం. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా.. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సైబర్ నేరాలపై పెరుగుతున్న ముప్పుపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజలను ఆకర్షించి భారీ లాభాలొస్తాయని నమ్మబలికి వారిని మోసగించే వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమంది. 'మీరు పరాన్నజీవులు.. పెట్టుబడిదారుల నుంచి డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారు. మీలాంటి వారు జైల్లో ఉండటమే సమాజానికి శ్రేయస్కరం. సైబర్ నేరస్థుల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. ఇలాంటి నేరాలు ఎప్పుడూ పాన్ ఇండియా స్థాయిలో జరుగుతూ ఉంటాయి. గుజరాత్‌లో ఒకరు, ఆ తర్వాత ముంబై మరొకరి నుంచి.. ఇలా అందరి నుంచి డబ్బులు వసూలు చేస్తారు' అని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంగా కోర్టుకు అందించిన వివరాలను ప్రస్తావిస్తూ.. గతేడాది చివరి నాటికి దేశంలో డిజిటల్ మోసాల కారణంగా రూ.3 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు పేర్కొంది న్యాయస్థానం. సైబర్ నేరాల తీవ్రతను ఇది విస్పష్టంగా తెలియజేస్తోందని వ్యాఖ్యానించింది. కాగా.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం.. 2021 నుంచి 2023 మధ్య సుమారు 63 శాతం సైబర్ మోసాలు పెరగడంతో కేసుల సంఖ్య 86 వేల మార్కును దాటింది. వీటిలో కర్ణాటక తొలి స్థానంలో ఉండగా.. తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# ఐఎస్ఐ ఉగ్ర ముఠా గుట్టురట్టు

## ఏడుగురు అరెస్ట్..

### పుల్వామా తరహా కుట్ర కోణంలో దర్యాప్తు



**న్యూఢిల్లీ, జూన్ 18** పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ మద్దతుతో భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఉగ్ర ముఠాను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. అరెస్టైన వారిలో ఆరుగురు ఉత్తరప్రదేశ్‌లోని గాజియాబాద్‌కు చెందిన వారిగా గుర్తించారు. దర్యాప్తులో భాగంగా గాజియాబాద్‌కు చెందిన నలుగురు నిందితులు గతంలో జమ్మూ-కశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతాన్ని సందర్శించినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి సేకరించిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్‌కు పంపినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పుల్వామా తరహాలో మరో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నారా అనే కోణంలో భద్రతా సంస్థలు విచారణ జరుపుతున్నాయి. నిందితులు ఢిల్లీ నుంచి జమ్మూ వరకు ఉన్న కీలక రైల్వే స్టేషన్ల వద్ద సోలార్ ఆధారిత సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి భారత సైనికుల కదలికలను గమనించే ప్రయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే ఢిల్లీలోని కాంట్ రైల్వే స్టేషన్, హరియాణాలోని సోనిపట్ రైల్వే స్టేషన్ వద్ద ఇటువంటి కెమెరాలు అమర్చినట్లు గుర్తించినట్లు వెల్లడించారు. దర్యాప్తులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. భారతీయ మొబైల్ నంబర్లకు వచ్చే ఓటీపీలను విదేశాల్లో ఉన్న వ్యక్తులకు చేరవేస్తూ వాట్సాప్, ఇతర సోషల్ మీడియా ఖాతాల నిర్వహణకు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు ఒక్కో లావాదేవీకి రూ.500 నుంచి రూ.5 వేల వరకు వసూలు చేసినట్లు సమాచారం. సిమ్ కార్డుల చోరీ, ఇప్పటికే యాక్టివేట్ చేసిన సిమ్‌ల కొనుగోలు వంటి అక్రమ మార్గాలను నిందితులు వినియోగించినట్లు తేలింది. ఆర్థిక లావాదేవీలను తమ ఖాతాల ద్వారా కాకుండా జనసేవా కేంద్రాలు, స్థానిక దుకాణాల ద్వారా నగదు రూపంలో నిర్వహిస్తూ పోలీసుల కళ్లుగప్పేందుకు ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయంపై కూడా విచారణ కొనసాగుతోందని, దేశ భద్రతకు ముప్పుగా మారే ఉగ్ర నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు కొనసాగిస్తామని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు.

# ఉన్నట్టుండి బరువు తగ్గుతున్నారా?



ఈ రోజుల్లో చాలామందికి బరువు తగ్గడం భారమైంది. వెయిట్‌లాస్ కోసం కొందరు జిమ్‌ల చుట్టూ తిరిగితే, మరికొందరు కఠినమైన డైట్ ఫాలో అవుతున్నారు. అయితే, కొందరు ఉన్నట్టుండి బరువు తగ్గుతారు కూడా. అకస్మాత్తుగా, ఎటువంటి కారణం లేకుండా బరువు తగ్గడం అనేది మొదట్లో సంతోషంగా అనిపించినప్పటికీ.. అది కొన్నిసార్లు అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నది. ఉన్నట్టుండి బరువు తగ్గుతున్నారా? ఈ రోజుల్లో చాలామందికి బరువు తగ్గడం భారమైంది. వెయిట్‌లాస్ కోసం కొందరు జిమ్‌ల చుట్టూ తిరిగితే, మరికొందరు కఠినమైన డైట్ ఫాలో అవుతున్నారు. అయితే, కొందరు ఉన్నట్టుండి బరువు తగ్గుతారు కూడా. అకస్మాత్తుగా, ఎటువంటి కారణం లేకుండా బరువు తగ్గడం అనేది మొదట్లో సంతోషంగా అనిపించినప్పటికీ.. అది కొన్నిసార్లు అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నది. మీ ఆహారంలో మార్పులు లేకుండా, వ్యాయామం చేయకుండా బరువు తగ్గుతుంటే, దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఉన్నట్టుండి బరువు తగ్గడానికి కొన్ని అనారోగ్య పరిస్థితులు కారణం కావచ్చు. అవేంటో తెలుసుకుందాం. శరీరంలో పోషకాలు తగ్గడం, జీవక్రియలో మార్పులు, ఆకలి మందగించడం వల్ల ఇలా జరగవచ్చు. దీనికి ప్రధాన కారణాలు.. థైరాయిడ్: థైరాయిఖుడ్ గ్రంథి శరీర జీవక్రియను నియంత్రిస్తుంది.

## శాకాహారం మాత్రమే తింటే క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చా



శాకాహార ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందనే విషయం ఇప్పటికే అనేక అధ్యయనాలు సూచించాయి. తాజాగా నిర్వహించిన ఒక విస్తృత స్థాయి పరిశోధనలో శాకాహార ఆహారం కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. సూచించాయి. తాజాగా నిర్వహించిన ఒక విస్తృత స్థాయి పరిశోధనలో శాకాహార ఆహారం కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. యూకే, అమెరికా, భారత్, తైవాన్ దేశాలకు చెందిన దాదాపు 18 లక్షల మంది డేటాను విశ్లేషించిన ఈ అధ్యయనం, మాంసాహారం, క్యాన్సర్ మధ్య సంబంధంపై ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద పరిశోధనల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

ఈ అధ్యయనంలో సాధారణ మాంసాహారులు, కోడి మాంసం మాత్రమే తినేవారు, చేపలు తినేవారు, శాకాహారులు, పూర్తిగా వేగన్ ఆహారం తీసుకునేవారిని ఐదు వర్గాలుగా విభజించి పరిశీలించారు. ఫలితాల్లో శాకాహారులు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, కిడ్నీ క్యాన్సర్, మల్టిపుల్ మైలోమా వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తక్కువగా ఎదుర్కొన్నట్లు గుర్తించారు.

## కోత లేదిక కోలుకోవడం తేలిక...



ఆధునిక వైద్యరంగం వేగంగా అభివృద్ధి చెందుతూ
మనిషి జీవితాన్ని మరింత సురక్షితంగా, ఆరోగ్యవంతంగా మార్చే దిశగా ముందుకు సాగుతున్నది. ఒకప్పుడు శస్త్రచికిత్స అంటేనే భయంకరమైన ప్రక్రియగా భావించేవారు. పెద్ద కోతలు, తీవ్రమైన నొప్పి, అధిక రక్త స్రావం, కోలుకోవడానికి దీర్ఘకాలం పట్టడం లాంటి సమస్యలు రోగులను ఆందోళనకు గురిచేసేవి.

ఆధునిక వైద్యరంగం వేగంగా అభివృద్ధి చెందుతూ మనిషి జీవితాన్ని మరింత సురక్షితంగా, ఆరోగ్యవంతంగా మార్చే దిశగా ముందుకు సాగుతున్నది. ఒకప్పుడు శస్త్రచికిత్స అంటేనే భయంకరమైన ప్రక్రియగా భావించేవారు. పెద్ద కోతలు, తీవ్రమైన నొప్పి, అధిక రక్త స్రావం, కోలుకోవడానికి దీర్ఘకాలం పట్టడం లాంటి సమస్యలు రోగులను ఆందోళనకు గురిచేసేవి. ముఖ్యంగా కిడ్నీ వంటి సున్నితమైనఅవయవాలపై శస్త్రచికిత్సలు చేయడం వైద్యులకు సవాలుగా ఉండేది. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రోబోటిక్ సర్జరీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఊ×) కలయిక వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయి. డయాబెటిస్, హైబీపీ, అధిక ఉప్పు వినియోగం, తగినంత నీరు తాగకపోవడం వంటి కారణాలు కిడ్నీలపై ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా క్రానిక్ కిడ్నీ డిసీజ్ (జఖణ) ఒక మౌన వ్యాధి.

## బరువు తగ్గించడంలో సబ్జా గింజలు లేదా చియా విత్తనాలు..



బరువు తగ్గాలని ప్రయత్నించే వారు ఇటీవల ఎక్కువగా చియా గింజలు, సబ్జా గింజలను ఆహారంలో చేర్చుకుంటున్నారు. నీటిలో నానబెట్టినప్పుడు రెండూ ఒకేలా కనిపించినప్పటికీ, వీటి ప్రయోజనాలు కొంత భిన్నంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయే కొవ్వును తగ్గించడంలో ఈ రెండు గింజలు వేర్వేరు విధాలుగా పనిచేస్తాయని వివరిస్తున్నారు.

చేర్చుకుంటున్నారు. నీటిలో నానబెట్టినప్పుడు రెండూ ఒకేలా కనిపించినప్పటికీ, వీటి ప్రయోజనాలు కొంత భిన్నంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయే కొవ్వును తగ్గించడంలో ఈ రెండు గింజలు వేర్వేరు విధాలుగా పనిచేస్తాయని వివరిస్తున్నారు. అయితే ఇవి నేరుగా కొవ్వును కరిగించవని, సరైన ఆహారం, వ్యాయామంతో కలిపి తీసుకున్నప్పుడు మాత్రమే ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. చియా గింజల్లో సొల్యూబుల్ ఫైబర్, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ప్లాంట్ బేస్డ్ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి నీటిలో నానిన తర్వాత జెల్‌లా మారి జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. దీంతో ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటానికి సహాయపడతాయి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం బరువు నియంత్రణలో సహాయపడుతుందని పరిశోధనలు కూడా సూచిస్తున్నాయి. చియా గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నడుము చుట్టుకొలత కొంతవరకు తగ్గే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. గింజల ప్రభావం..అయితే చియా గింజల ప్రభావం నెమ్మదిగా కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలికంగా సమతుల ఆహారం, వ్యాయామంతో కలిపి తీసుకుంటేనే మంచి ఫలితాలు వస్తాయని సూచిస్తున్నారు. కేవలం చియా గింజల వల్ల మాత్రమే బరువు తగ్గిపోదని స్పష్టం చేస్తున్నారు. సబ్జా గింజలు లేదా బేసిల్ సీడ్స్‌లో కూడా ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి నీటిలో చాలా వేగంగా జెల్ లా మారుతాయి. దీంతో కడుపు నిండిన భావన త్వరగా కలుగుతుంది. ఇది ఎక్కువగా తినే అలవాటును తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే అసిడిటీ, కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా సబ్జా గింజలు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. చాలామంది పొట్ట ఉబ్బరాన్ని కూడా పొట్ట కొవ్వుగా భావిస్తారని, ఇలాంటి సందర్భాల్లో సబ్జా గింజలు తక్షణ ఉపశమనం ఇస్తాయని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. అయితే ఇవి నేరుగా కొవ్వును కరిగించవని, ఆకలి నియంత్రణ, జీర్ణక్రియ మెరుగుదల ద్వారా బరువు నియంత్రణకు సహాయపడతాయని చెబుతున్నారు.

# మధుమేహం బాధితులు పనస తినొచ్చా...?



వేసవి రాకతో మామిడి, పనస, నేరేడు వంటి అనేక సీజనల్ పండ్లకు డిమాండ్ పెరుగుతుంది. పనస పండు మనందరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ముఖ్యంగా ఈ కాలంలో మార్కెట్లో ఘుమఘుమలాడే పనస తొనలు నోరూరిస్తాయి. పనస పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వేసవిలో వచ్చే సీజనల్ పండ్లలో పనస ఒకటి. వేసవి రాకతో మామిడి, పనస, నేరేడు వంటి అనేక సీజనల్ పండ్లకు డిమాండ్ పెరుగుతుంది. పనస పండు మనందరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ముఖ్యంగా ఈ కాలంలో మార్కెట్లో ఘుమఘుమలాడే పనస తొనలు నోరూరిస్తాయి. పనస పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో పోషకాలు సమృద్ధిగా ఉండటం వల్ల దీనిని ' సూపర్‌ఫుడ్' అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా పనస పండు ఫైబర్‌కు అద్భుతమైన, సహజమైన మూలం. ఆయుర్వేదంలో పనసకాయను బరువైన,నూనె అధికంగా ఉండే కూరగాయగా పరిగణిస్తారు. ఇది శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. అలాగే పచ్చి పనసకాయతో రకరకాల వంటకాలు కూడా వండుకుని తింటుంటారు. ఇలా తినడం వల్ల శరీరంలోని వాతాన్ని సమతుల్యం చేయడానికి కూడా సహాయపడుతుంది. అదేవిధంగా బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు పనసకాయను జాగ్రత్తగా తినాలి. ఎందుకంటే ఇది జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. దాని అధిక పోషక విలువలు కారణంగా ఇది జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పనస పండు తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు చేస్తుంది. మధుమేహం ఉన్నవారు పనస పండును తినడం ద్వారా శరీరంలోని గ్లైసెమిక్ ఇండెక్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. పనస పండును తినడం గుండెకు కూడా మేలు చేస్తుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిలో అధికంగా ఉండే పొటాషియం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పనసపండులో పీచుపదార్థం కూడా అధికంగా ఉంటుంది. మలబద్ధకం లేదా పేగు సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు పనసపండును తినడం వల్ల పేగులు శుభ్రపడటానికి సహాయపడుతుంది. ఇది శరీరం నుంచి మలినాలను కూడా త్వరగా తొలగిస్తుంది. కడుపుకు మేలు చేయడమే కాకుండా చర్మానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

## రోజుకో గ్లాస్ తాగితే చాలు.. కొవ్వు కరిగిపోయి కిలోలు తగ్గుతారు



ఈ మధ్యకాలంలో చాలామందికి బరువు తగ్గడం ఓ పెద్ద సవాల్‌గా మారింది. మరి దానికోసం ఓ ఇంటి చిట్కాను మీ ముందుకు తెచ్చేశాం. నిమ్మ, తేనె, వేయించిన జీలకర్ర పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి తయారుచేసే ఈ వాటర్ జీవక్రియను వేగవంతం చేసి కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. ఆధునిక జీవనశైలి కారణంగా అధిక బరువు సమస్య చాలామందిని వేధిస్తోంది. దాదాపు 90 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అంచనా. ఈ సమస్యను వంటింటి చిట్కాలతో ఈజీగా పరిష్కరించవచ్చు. నిమ్మ, తేనె, వేయించిన జీలకర్ర పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి తయారుచేసే ఈ వాటర్ బరువు తగ్గడానికి అద్భుతంగా సహాయపడుతుంది. ఈ వాటర్ తయారీకి మూడు ముఖ్యమైన పదార్థాలు అవసరం: నిమ్మకాయలు, స్వచ్ఛమైన తేనె, వేయించి పొడి చేసిన జీలకర్ర. వీటితో పాటు 150 మిల్లీలీటర్ల గోరువెచ్చని నీళ్లు కావాలి. నిమ్మరసం బరువు తగ్గడానికి చాలా సమర్థవంతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే డయాస్పిన్, హెస్పెరిడిన్, సిట్రిక్ యాసిడ్ లాంటి అనేక రకాల పదార్థాలు జీవక్రియను(మెటబాలిజం) వేగవంతం చేసి శరీరంలోని కొవ్వును కరిగించడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడతాయి. దీనివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు, పైగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## ఈ సమస్యలున్న వారు బొప్పాయిని తినొద్దు



బొప్పాయి ఆరోగ్యానికి, ముఖ్యంగా మలబద్ధకం వంటి సమస్యలకు చాలా మేలు చేస్తుంది. అయితే, బొప్పాయికి శరీరాన్ని వేడి చేసే గుణం ఉంది. కడుపు సమస్యలకు అరటిపండ్లు, బొప్పాయి వంటి పండ్లను తినడం చాలా మంచిది.

బొప్పాయిలో పాపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది.. ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అందువల్ల, మలబద్ధకంతో బాధపడేవారు బొప్పాయి తినాలని సలహా ఇస్తారు. ఇది ఆరోగ్యానికి అనేక ఇతర విధాలుగా కూడా మేలు చేస్తుంది.

అయితే, బొప్పాయికి శరీరాన్ని వేడి చేసే గుణం ఉంది. కావున.. వేసవి కాలంలో బొప్పాయి పండును తినవచ్చా? దీనిని వేసవిలో తినడం సురక్షితమేనా, లేదా దాని వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందా అని చాలా మంది సందేహం వ్యక్తంచేస్తుంటారు. ఎందుకంటే, ఈ సమయంలో శరీరాన్ని చల్లబరచడానికి, చల్లదనాన్నిచ్చే గుణం ఉన్న పండ్లను తినమని సిఫార్సు చేస్తారు. కాబట్టి, వేసవిలో బొప్పాయి తినవచ్చా? లేదా? దీని గురించి ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు..? మీరట్‌కు చెందిన డైటీషియన్ అయేషా పర్వీన్ వివరించిన ప్రకారం.. బొప్పాయిని తేలికపాటి వేడినిచ్చేదిగా పరిగణించినప్పటికీ, ముఖ్యంగా పండినప్పుడు తింటే అది చల్లదనాన్ని కూడా ఇస్తుంది.

## ఉసిరి వీరికి విషంతో సమానం...!



ఆరోగ్య స్పృహ ఉన్నవారు చాలా మంది తమ ఉదయాన్ని గ్లాసుడు ఉసిరి రసంతో ప్రారంభిస్తారు. ఆయుర్వేదంలో ఉసిరితో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లకు నిలయమైన ఈ పండు, రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అయితే కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉసిరి తీసుకోవడం ప్రాణాంతకమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఉసిరి సాధారణంగా చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. కానీ ఇప్పటికే తక్కువ రక్త చక్కెర స్థాయిలు (హైపోగ్లైసీమియా) ఉన్నవారు దీనిని ఎక్కువగా తింటే ప్రమాదంలో పడతారు. ముఖ్యంగా మధుమేహం కోసం మందులు తీసుకుంటున్న వారికి చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవడం తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుంది. ఉసిరిలో పొటాషియం, ఆక్సలేట్ పుష్కలంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలు ఉన్నవారికి లేదా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్నవారికి ఈ పండు చాలా ప్రమాదకరం. ఆక్సలేట్ రాళ్లు ఏర్పడే ధోరణిని మరింత పెంచుతుంది. ఇది పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. అలాగే శస్త్రచికిత్స జరిగినవారు లేదా జరగబోయేవారు ఉసిరికాయకు దూరంగా ఉండటం ఉత్తమం.

# లంకా దహనం సీత చేస్తే..



అలియాభట్, శార్వరి వాఘ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఫిమేల్ ఓరియెంటెడ్ స్పైథ్రిల్లర్ 'ఆల్ఫా' సినిమా ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు. యశ్‌రాజ్ ఫిల్మ్ స్పై యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రానుంది. ఇందులో అలియాభట్ గూఢచారి పాత్రలో కనిపించనుంది. దేశానికి వ్యతిరేకంగా 'ఆల్ఫా' పేరుతో ప్రతినాయకుడు నడిపే మిషన్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా అలియాభట్ బృందం చేసిన సాహసాలు ఏమిటన్నదే ఈ సినిమా ఇతివృత్తం. హై ఇంటెన్సిటీ యాక్షన్‌తో ట్రైలర్ ఆద్యంతం థ్రిల్‌ని పంచింది. బాబీడియోల్ క్రూరుడైన విలన్ పాత్రలో కనిపించాడు. 'సీత లంకాదహనం చేస్తే ఎలా ఉంటుందో చూడాలనుకుంటున్నారా' అంటూ అలియాభట్ చెప్పిన డైలాగ్ ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఆదిత్యచోప్రా నిర్మాణంలో శివ్ రవాలీ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూలై 3న ప్రేక్షకుల ముందుకురానుంది.




# మరో మార్క్ దాటేసిన 'పెద్ది'

రామ్ చరణ్ హీరోగా నటించిన 'పెద్ది' సినిమా మరో ఘనత సాధించింది. ఇప్పటికే ప్రేక్షకుల్ని అలరించిన ఈ చిత్రం.. ఇప్పుడు కలెక్షన్లలో రూ.400 కోట్ల మార్క్ ని అందుకుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది. పోస్టర్‌ని సోషల్ మీడియాలోనూ పంచుకున్నారు. విలేజీ స్పోర్ట్స్ డ్రామాగా తీసిన 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్.. క్రికెటర్, రెజ్లర్, పారా రన్నర్‌గా కనిపించాడు. విడుదలకు ముందు చాలానే హైప్ ఏర్పడింది గానీ టాక్ మాత్రం తేడా కొట్టేసింది. సినిమా చూసిన చాలామంది రామ్ చరణ్ యాక్టింగ్ బాగుందని మెచ్చుకున్నారు కానీ కథ పరంగా లోటుపాట్లు ఎత్తిచూపారు. మరీ ముఖ్యంగా జాన్వీ కపూర్ చేసిన అచ్చియమ్మ పాత్రని చూపించిన విధానంపై విపరీతమైన విమర్శలు వచ్చాయి. దీంతో అనుకున్నంత వసూళ్లు రాలేదనేది వాస్తవం. జాన్వీ కపూర్ పాత్రకు సంబంధించిన సీన్స్ తీసేశారు. దర్శకుడు బుచ్చిబాబు కూడా సారీ చెప్పాడు. ఇలా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూ వచ్చిన 'పెద్ది' సినిమా ఎట్టకేలకు రూ.400 కోట్ల కలెక్షన్ల మార్క్‌ని అయితే దాటేసింది. ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రంగా ఇది ఘనత సాధించింది. మరి రూ.500 కోట్లు వస్తాయా అంటే సందేహమే. ఎందుకంటే థియేటర్లలో ఈ చిత్రం హవా దాదాపుగా తగ్గిపోయింది. మరో రెండు వారాలు ఆగితే ఓటీటీలోకి కూడా వచ్చేస్తుంది. అదే టైంలో స్కూల్స్ కూడా తెరిచేశారు కాబట్టి ఫ్యామిలీ ఆడియెన్స్ థియేటర్లకు వచ్చే అవకాశం పెద్దగా లేదని చెప్పొచ్చు.

# 'మైసా'లో నక్సలైట్‌గా?



అగ్ర కథానాయిక రష్మిక మందన్న నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాల్లో రష్మిక ఫెరోషియస్ లుక్స్‌తో సర్‌ప్రైజ్ చేసింది. ఈ సినిమాలో ఆమె గోండు తెగకు చెందిన గిరిజన మహిళ పాత్రను పోషిస్తున్నది. కెరీర్‌లో తొలిసారి ఫుల్‌లెంగ్త్ యాక్షన్ రోల్‌చేస్తుండటంతో ఈ సినిమా విషయంలో రష్మిక మందన్న ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో ఆమె నక్సలైట్ పాత్రలో కనిపించనుందని తెలిసింది. వ్యవస్థపై ధిక్కార స్వరం వినిపించే ధీరోదాత్తురాలైన గిరిజన మహిళగా ఆమె పాత్ర అత్యంత శక్తివంతంగా సాగుతుందని చెబుతున్నారు. అయితే ఆమె పాత్ర తాలూకు అసలైన వివరాలు తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. పాన్ ఇండియా రిలీజ్ కానుంది.




# సేవ్ ది టైగర్స్' సీజన్ 3 ప్రీమియర్ సక్సెస్

సోమవారం సాయంత్రం హైదరాబాద్ ఏఎమ్‌బీ సినిమాస్‌లో 'సేవ్ ది టైగర్స్ సీజన్ 3' గ్రాండ్ ప్రీమియర్ వేశారు. దీనికి అద్భుతమైన స్పందన లభించింది. పలువురు సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరు కాగా వారితో పాటు అతిథులు, నటీనటులు, సాంకేతిక బృందం.. ఇలా అందరూ కలిసి సీజన్3ని ఎంజాయ్ చేశారు. సేవ్ ది టైగర్స్ 3 స్పెషల్ సెలబ్రిటీ ప్రీమియర్ వేడుకలో హీరో సందీప్ కిషన్, కామాక్షి భాస్కర్ల, రాగ్ మయూర్, బిగ్ బాస్ తెలుగు 5 విజేత వీజే సన్నీ, కళ్యాణ్ పడాలా (బిగ్ బాస్ సీజన్ 9 విజేత), చైతన్య రావు, వెంకటేష్ కాకుమాను, కార్తిక్ రత్నం, ఆదిత్య మండల, శ్రీనాథ్ మాగంటి, జబర్దస్త్ కమెడియన్ ముక్కు అవినాష్, నిరుపమ్, కిరీటి దామరాజు, మానస్ తదితరుల పాల్గొన్నారు. సేవ్ ది టైగర్స్ సీజన్ 3.. ఈ శుక్రవారం నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com